


# విజయభాను

హైదరాబాద్, మంగళవారం 05-09-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 354 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అత్యుత్తమ ఐటీ మంత్రి రామ్

- అవార్డు ప్రకటించిన స్కోచ్ సంస్థ
- రాష్ట్ర ఆకాంక్షలను సఫలంచేసే రీతిలో సాగుతున్న మంత్రి
- స్కోచ్ చైర్మన్ సమీర్ కొచ్చార్
- తొమ్మిదిన పురస్కార ప్రదానం
- సీఎం దూరదృష్టి ఫలితమిది: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావుకు మరో జాతీయ అవార్డు దక్కింది. ఐటీ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు మంత్రి రామ్‌ను ప్రముఖ సంస్థ స్కోచ్ ఎంపిక చేసింది. 49వ స్కోచ్ సమ్మిట్ సందర్భంగా ఈ నెల 9న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నందుకు రామ్‌కు ఈ గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా స్కోచ్ సంస్థ చైర్మన్ సమీర్ కొచ్చార్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్‌ను పలు సందర్భాల్లో దగ్గరగా గమనించాం. పలు అంశాలపై ఆయన సృజనాత్మకంగా స్పందించిన తీరు ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను సఫలంచేసే రీతిలో మంత్రి కేటీఆర్ ముందుకు సాగుతున్నారు. ఐటీ రంగ విశేష తరువాయి 2లో

## నేతన్నకు ప్రభుత చేయూత



ఖైరతాబాద్: రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం చేయూతను ఇస్తోందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. బేగంపేటలో ఓ వస్త్ర షోరూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధిలో భాగంగా వరంగల్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్ విద్యార్థులకు చేనేత దుస్తులను పంపిణీచేస్తున్నట్లు వివరించారు. తరువాయి 2లో

## 'కాపు' హామీలను విస్మరిస్తున్నారెందుకు?

### చంద్రబాబుపై ముద్రగడ ఫైర్



అమరావతి: ప్రత్యేక హోదా ఎలాంటి హామీనో.. కాపులను బీసీల్లో చేర్చడం కూడా అలాంటి వాగ్దానమేనని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాపులకు రిజర్వేషన్ కల్పిస్తామని సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. తమ ఉద్యమాన్ని మూసేయాలని సీఎం చెప్పిస్తున్నారంటూ.. మాది అమ్ముడుపోయే జాతా? అణాకు ఆరుగురు కాపులు అమ్ముడుపోతున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజారిన మాటలు మాట్లాడుతున్నారని ముద్రగడ మండిపడ్డారు. '2004 నుంచి 2014 వరకు దాదాపు 40 ఉప ఎన్నికలు జరిగితే ఏ ఎన్నికల్లోనూ టీడీపీ గెలువలేదు. చాలాచోట్ల డిపాజిట్లు కూడా రాలేదు. అంతమాత్రాన టీడీపీని మూసేశారా' అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అక్రమ పద్ధతుల్లో టీడీపీ గెలిచిందని ముద్రగడ విమర్శించారు. గాలి టీడీపీ వైపే ఉందని ముఖ్యమంత్రి అంటున్నారు.. మరి వాతావరణం మీకు అనుకూలంగా ఉందని భావిస్తే.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడండి.. అని ఆయన సూచించారు. తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ శాసనసభ్యులు, ఎంపీలు రాజీనామా చేశారని, రాజీనామాలు చేశాక తిరిగి అన్నిచోట్లా గెలుపొందలేదని, అయినా ఇచ్చిన హామీ ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ తరువాయి 2లో

## దుడుకుతనం తగ్గలేదు

- వద్దని వారించిన వరుస క్షిపణి ప్రయోగాలు
- ప్రపంచదేశాల తీవ్ర వ్యతిరేకత
- తోక తొక్కిన త్రాచులా ట్రంప్
- ఉత్తర కొరియాను నాశనం చేద్దాం
- ఒక్కటైన జపాన్, రష్యా, చైనా!



బీజింగ్: ఉత్తర కొరియా దుడుకుతనం ఏమాత్రం తగ్గడం లేదు. కొద్ది రోజులుగా వరస క్షిపణి పరీక్షలు నిర్వహిస్తూ ప్రపంచ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటోంది. హైడ్రోజన్ బాంబును రూపొందించినట్లు ప్రకటించడమే కాక ఆ వెంటనే ఆరోసారి క్షిపణి పరీక్షలు నిర్వహించడంతో యావత్ ప్రపంచం షాక్ కు గురైంది. ఉత్తర కొరియా దురుసు చర్యలను ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండించాయి. ఉత్తం కొరియా చర్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లో భూకంపం తెప్పించింది. ఆయన తోక తొక్కిన త్రాచులా లేచారు. తన ట్విట్టర్ ఖాతాలో ట్రంప్ ఉత్తర కొరియాపై అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మరోవైపు చైనా, రష్యాలు కూడా ఉత్తరకొరియా విషయంలో ఒక్కటైనట్లు, ఇక మీదట ఆ దేశంతో వ్యూహాత్మకంగా వ్యవహరించాలనే ఒప్పందానికి వచ్చినట్లు తరువాయి 2లో


## ఆది పూజ్యో గణాధిపా..

### ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతిని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దర్శించుకున్నారు. గణేశ్ సమితీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు వెంకయ్యకు ఘన స్వాగతం పలికారు. మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, తరువాయి 2లో

## గాంధీ అసుపత్రిలో చేరిన గవర్నర్ నరసింహన్



సికింద్రాబాద్: తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ సోమవారం గాంధీ ఆసుపత్రిలో చేరారు. సర్జరీ కోసం ఆయన గాంధీ ఆసుపత్రికి వెళ్లారు. గవర్నర్ కుడికాలుకు ఉన్న ఆనెకు సర్జరీ చేయనున్నారు డాక్టర్లు.

## పాదయాత్ర చేసితీరుతా



అమరావతి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, తరువాయి 2లో

## నేత్రదానంపై అవగాహనతో ముందుకొచ్చిన ప్రముఖులు



ఖైరతాబాద్: నేత్ర దానంపై అవగాహన కల్పిస్తూ నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన సైట్-ఎ-థాన్ అంధుల 2కే నడకకు మంచి స్పందన లభించింది.

పలువురు ప్రముఖులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన నడకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అతిథులుగా పాల్గొన్న సినీ నటులు ఆలీ మాట్లాడుతూ తాను పదేళ్ల కిందటే నేత్రదానానికి హామీ ఇచ్చానన్నారు.

సినీ హాస్యనటులు రఘు నేత్రదానానికి ముందుకొచ్చారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ చీకటిలోకి వెలుతురును తీసుకెళ్లే ప్రయత్నమిది అన్నారు.

జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ దాసరి హరిచందన, జోనల్ కమిషనర్ రఘుప్రసాద్, తదితరులు ప్రోత్సహించారు. కళ్ల శస్త్ర చికిత్సల నిపుణులు డా.డీఎస్ఆర్‌మూర్తి, డా.శ్రీనివాస్‌లను సత్కరించారు. కార్యక్రమ నిర్వాహకులు సాక్షం తెలంగాణ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఏడాది 15వేల ఆపరేషన్లు చేసేందుకు నిర్ణయించినట్లు ప్రకటించారు. ఫైట్ మాస్టర్లు రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎంపీ మృతి..

### అహ్మద్ మరణం పార్టీకి తీరని లోటు
### తృణముల్ పార్టీ శ్రేణులు



న్యూఢిల్లీ: తృణముల్ కాంగ్రెస్ ఎంపీ సుల్తాన్ అహ్మద్ గుండెపోటుతో మృతి చెందారు. 64 ఏళ్ల వయసున్న అహ్మద్ గత కొన్ని రోజులుగా గుండె పోటు సమస్యతో బాధపడుతున్నారు. తరువాయి 2లో




## టేకిట్ ఈజీ




ఇలా పూజలు, సన్మానాలతో
పనులు జరగవు...
మీ పని కావాలంటే
ఏదైనా ప్యాకేజి బెటర్ !!

## బీసీ విద్యార్థి పోరుగర్జన 12 నుంచి..

### రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం



నారాయణగూడ: ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని, అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరిచి ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. నారాయణగూడలోని ఓ సమావేశ మందిరంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల మాఫియా భరతం పట్టిన తరువాత విద్యావ్యాపారం చేస్తున్న కార్పొరేట్ శక్తులపై దృష్టిని సారిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, కానీ ఆచరణలో అది కనిపించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం బీసీ తరువాయి 2లో

# సందడిగా స్వాగత కార్యక్రమం



గుణుపురం : పట్టణంలోని ప్రభుత్వ ప్లస్‌టూ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంతో కళాశాల ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా కళాశాలలోని కెమిస్ట్రీ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత సమావేశం ఏర్పాటైంది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ మోహన చంద్రసాహు మాట్లాడుతూ కళాశాలలో పాత, కొత్త విద్యార్థులు అంతా కలిసిమెలిసి ఉండాలని, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఉన్నత విద్యాలయాల నుంచి కళాశాల మెట్టు ఎక్కుతున్న విద్యార్థులు మంచి నడవడిక అల వర్చుకోవాలన్నారు. చదువుపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. క్రమశిక్షణతో మెలకగాలన్నారు.

కార్యక్రమంలో కళాశాల అధ్యా పకులు శశిభూషణమహంతి, నీలమాధవ దాస్, ఆర్‌కే సాహు, కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్పీ త్రిపాఠి, అధ్యాపకులు మాట్లాడారు. ఇటీవల మృతి చెందిన సంతోష్ పట్నాయక్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

# స్వర్ణోత్సవాలకు ఐఐహెచ్‌ఆర్ సిద్ధం

బెంగళూరు : భారతీయ ఉద్యాన పంటల పరిశోధన సంస్థ (ఐఐహెచ్‌ఆర్-బెంగళూరు) స్వర్ణ మహోత్సవాలకు సిద్ధమవుతోంది. స్థానిక జె.ఎన్.టాటా సభాంగణం, భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్‌సీ)లో ఈనెల 5నుంచి 8వరకు ఈ ఉత్సవాల సందర్భంగా ఉద్యాన పంటలపై నిర్వహించే అంతర్జాతీయ సమ్మేళనంలో వేలాది శాస్త్రవేత్తలు పాల్గొంటారు. 5దశకాల సుదీర్ఘ ప్రయాణంలో ఐఐహెచ్‌ఆర్ స ృష్టించిన 200రకాల కొత్త ఉద్యాన పంటల రకాల్ని ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు.

ఇదే సందర్భంగాసేంద్రియ వ్యవసాయం, పర్యావరణ గ ృహాలు, తోటల పెంపకం, వాణిజ్య, సంప్రదాయ పంటల మధ్య వ్యత్యాసం, మార్కెటింగ్, 7వేల దేశీయ ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పి స్తామని సదరు సంస్థ సంచాలకులు డా.ఎం.ఆర్.దినేష్ పేర్కొన్నారు.

# 'పట్టాలివ్వకపోతే పోరాటం'

కంప్లి : పట్టణంలోని మారుతినగర్ ఎడమవ్కెపు నాలుగో క్రాస్‌లో గత మూడు దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని ఉంటున్నాం. పట్టాలు ఇవ్వాల్సిందిగా పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. వెంటనే పట్టాలు ఇవ్వకపోతే పోరాటం తీవ్రం చేస్తామని అక్కడి ప్రజలు హెచ్చరించారు. మహిళలు విజయలక్ష్మి, గంగమ్మ మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా 150 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నాయి. పట్టాలు ఇవ్వాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరాం. నిరుడు ఆగస్టులో కంప్లిలో జరిగిన జనస్పందన సభలో జిల్లా మంత్రికి వినతిపత్రం సమర్పించాం. ఆయన సానుకూలంగా స్పందించారు. కానీ ఇంతవరకు ఎలాంటి ఫలితం కన్పించలేదు. ప్రస్తుతం ఉంటున్న పూరిళ్ల స్థలాలకు పురపాలికకు పన్ను సైతం కడుతున్నాం. వెంటనే స్పందించి పట్టాలు ఇవ్వాలి.

లేకపోతే పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చ రించారు. అక్కడి పురపాలక సభ్యురాలు యు.లేపాక్షమ్మ మాట్లా డుతూ పురపాలక సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తాను. శాసన సభ్యుడు సురేష్‌బాబు ద ృష్టికి తీసుకెళ్లి వారికి పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తానన్నారు. కె.భీమణ్ణ, హొటల్ శంకరప్ప, ఎస్.దురుగప్ప, నారాయణప్ప, లలితమ్మ, ఈరమ్మ, నూర్‌బీ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోలాపురి అమ్మవారి ఉత్సవం

కటక్ : బంసుగల్లీలో ఉన్న సోలాపురి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం ఆలయం నుంచి వందలాది మంది భక్తులు వూరేగుతూ మహానది తీరానికి చేరుకున్నారు. అక్కడ మహానది జలం సేకరించి జలానికి పూజలు జరిపాక కలశాలను వూరేగిస్తూ ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలో వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు వర్గీయులు పాల్గొన్నారు.

సంబరాలకు సహకరిస్తాం

తెలుగు వర్గీయుల సోలాపురి అమ్మవారి ఉత్సవాలకు సహకారం అందిస్తానని బారాబటి శాసనసభ్యుడు దెవాసిష్ సామంత్రాయ్ అన్నారు. బారాబటి హార్స్‌గేట్ వద్ద కటక్ సోలాపురి అమ్మవారి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సత్కార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఐ.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కటక్ నగర శాంతి కమిటీ అధ్యక్షుడు దేవేంద్రనాథ్ సాహు, కార్యదర్శి బికారిదాస్, సోలాపురి అమ్మవారి కమిటీ అధ్యక్షుడు ఎ.ఉమేష్‌రావు, కార్యదర్శి ఎమ్.అప్పారావు, ఐక్యత అధ్యక్షుడు సీహెచ్. యర్రయ్య తదితరులు పాల్గొని అమ్మ వారి సంబరాలు శాంతియుతంగా జరుపు కోవాలని కోరారు.

కార్యక్రమంలో కటక్‌లో ఉన్న 20కి పైగా తెలుగు కూడళ్ల పెద్దలు హాజరయ్యారు. అతిథులు కమిటీల పెద్దలకు కండువాలు వేసి సత్కరించారు.

# వైభవంగా ప్రదోషోత్సవాలు



తిరువణ్ణామలై : తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో ఆణినెల ప్రదోషోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మూలవర్లను సుగంధద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకించారు. స్వామి వారికి ప్రత్యేక అలకంరణ చేసి దీపారాధనలు నిర్వహించారు.

సాయంత్రం ఆలయంలోని మహానందితో సహా 11 నంది విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాదనలు జరిగాయి. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. ఉన్నామలై సమేత చంద్రశేఖర స్వామి ఉత్సవమూర్తులను ఆలయ మాడా వీదుల్లో వూరేగించారు. అలాగే పళ్లిపట్టులో పార్వతీ సమేత సంఘ మేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషోత్సవం వైభవంగా సాగింది. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### శత జయంత్యుత్సవాలు విజయవంతం చేయండి

షోలింగర్ : ఈ నెల 9వ తేదీ జరిగే ఎంజీఆర్ శత జయంత్యుత్సవాలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. షోలింగ్ అన్నాడీఎంకే కార్యనిర్వహకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆరక్కోణం ఎంపీ హరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి వీరమణి మాట్లాడుతూ ఇతర జిల్లాల కంటే వేలూరులో ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి పళనిస్వామి సమర్థ పాలన సాగిస్తున్నారని, నిజమైన అన్నాడీఎంకే కార్యకర్తలు ప్రభుత్వంతోనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రవి, లోకనాథన్, విజయన్, శరవనన్, విజయన్, బెల్ కార్తికేయన్ తదితరులు పాల్గొన్నారు.

# జలకళతో పెరిగిన పర్యాటకులు




గంగావతి : తుంగభద్ర జలాశయం నుంచి నది, కాల్వలకు నీరు విడుదల కావడంతో జలాశయానికి సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక క్షేత్రం హంపీ పరిసరాలు జలకళను సంతరించుకున్నాయి. వారాంతపు సెలవుల్లో హంపీకి వచ్చే పర్యాటకులకు సమీప సణాపుర గ్రామంలో ఉన్న జలాశయం (చెరువు) ప్రధాన ఆకర్షణ. ఎడమ కాల్వకు నీరు విడుదల చేయడంతో ప్రధాన, ఉప జలాశయాలు రెండూ నిండుకుండలను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడ పర్యాటకుల సందడి చోటుచేసుకుంది. కార్లు, ద్విచక్రవాహనాలపై జలక్రీడలకు తరలిరావడం కనిపించింది. ఈత కొట్టి, తెప్పలో తిరిగి హ ృదయోల్లాసం పొందారు. ఇదిలా ఉండగా తుంగభద్ర జలాశయం నుంచి నదికి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

దీంతో హంపీ ఎగువన సణాపుర పరిసరాల్లోని చిరు జలపాతాలు రెండేళ్ల తరువాత జీవం పోసుకున్నాయి. బండరాళ్ళపై నుంచి కిందకు జాలువారుతూ ప్రవహిస్తున్న తుంగభద్ర నీటి అందాలను పర్యాటకులు తనివితీరా ఆస్వాదించారు.

# 'కొత్త ఉత్సాహంతో సత్తా చాటాలి'

బ్రహ్మపుర : పట్టణ సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్నాయి. ఇప్పటి నుంచే కాంగ్రెస్ నాయకులంతా క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టం చేస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. గంజాం జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) ఆధ్వర్యంలో ఓ సమావేశం జరిగింది. స్థానిక డీసీసీ కార్యాలయంలో జరిగిన దీనికి డీసీసీ అధ్యక్షుడు భగవాన్ గంతాయత్ అధ్యక్షత వహించారు. దీనికి ఏఐసీసీ నియామకం జరిపిన జిల్లా ఎన్నికల అధికారి(డీఆర్‌ఓ) జనక్ ధ్రు(ఛత్తీస్‌గఢ్) హాజరై మాట్లాడారు. ఇంకా ఇందులో డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర పట్నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజిత్ పాణిగ్రాహి తదితరులు పాల్గొని మాట్లాడారు. యూపీఏ హయాంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలయ్యాయని, వాటికి సరైన ప్రచారం జరపడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విఫలమయ్యారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవే పథకాలను తమ పథకాలుగా గొప్పలు చెప్పుకుంటోందని వారు తెలిపారు. ఉదాహరణకు రాజీవ్ ఆవాస్ యోజన, ఇందిరా ఆవాస్ యోజన, రెండు రూపాయలకు కిలో బియ్యం తదితర పథకాలని వారు పేర్కొన్నారు. గడచిన 17 ఏళ్లలో గంజాం జిల్లా, బ్రహ్మపుర నగరం అభివ ృద్ధికి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఏం చేశారని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బలహీనమవడానికి గల కారణాలను అన్వేషించాలని వారు పేర్కొన్నారు. రానున్న పట్టణ సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి పార్టీ పూర్వ వ్కెభవానికి అంతా క ృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా, ఎస్సీ విభాగం అధ్యక్షుడు శూన్యచంద్ర దాస్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు టి.ప్రేమాంజలి తదితరులతోపాటు జిల్లాలోని 22 సమితుల కాంగ్రెస్ అధ్యక్షులు, 17 నగర పంచాయతీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి అజేయమైంది




బ్రహ్మపుర : మహిళా శక్తి అజేయమైందని, ప్రతీ పురుషుని విజయం వెనుక ఓ మహిళ ఉంటుందని అతిథులు అన్నారు. కళింగ వ్కెశ్య మహిళా మహాసంఘం, ఒడిశా ఆధ్వర్యంలో 'మహిళా మహోత్సవాలు' కోలాహలంగా జరిగాయి. స్థానిక ఖస్పావీధిలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ప్రాంగణంలో జరిగిన దీనికి నిర్వాహక మహిళా మహాసంఘం రాష్ట్రాధ్యక్షురాలు పోలాకి ఆశారాణి అధ్యక్షత వహించారు. మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కళింగ వైశ్య మహాసంఘం రాష్ట్రాధ్యక్షుడు ఈ.పురుషోత్తం పాత్ర్, ముఖ్యవక్తగా కార్యదర్శి బి.రామనారాయణ సుబుద్ధిలు హాజరై మాట్లాడారు. ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని చెప్పారు. కరుణామయి అయిన మహిళ అవసరమైతే దుర్గా రూపిణి అవుతుందని పేర్కొన్నారు. ఇందులో నిర్వాహక మహిళా మహాసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.మాధవి పాత్ర్, ఉపాధ్యక్షురాలు ఎస్.దీప్తిరాణి పాత్ర్, సంయుక్త కార్యదర్శి టి.కల్యాణి సేనాపతి, కోశాధికారిణి డి.అరుణ పాత్ర్, కళింగ వైశ్య మహాసంఘం ఉపాధ్యక్షుడు సీహెచ్.కిశోర్ మోహన్ పాత్ర్, సంయుక్త కార్యదర్శి కె.భాస్కర పాత్ర్, కోశాధికారి బి.బృందావన చంద్ర పాత్ర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా సంఘాల ప్రతినిధులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చి ఆకట్టుకున్నారు. మహోత్సవాల్లో క్రీడలు, విద్య తదితర రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న బాలికలు, విద్యార్థినులు, మహిళలకు బహుమతులు అందజేశారు. మహోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మొదటి పేజీ తరువాయి

### దుడుకుతనం తగ్గలేదు

చైనా అధికార పత్రిక జున్హువా తెలిపింది. తాము అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ బాంబు అభివృద్ధి చేశామని ప్రకటించిన ఉత్తర కొరియా గంటల వ్యవధిలోనే ఆరోసారి అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ అణు పరీక్షల వల్ల ఉత్తర కొరియా సరిహద్దుల్లోని జపాన్, చైనా, దక్షిణ కొరియా ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల పరీక్షించిన ఖండాంతర క్షిపణి హాస్వాంగ్ 14 ద్వారా హైడ్రోజన్ బాంబును ప్రయోగిస్తామని, తమ దేశాధినేత అదేశాలతోనే దీన్ని రూపొందించామని ఉత్తర కొరియా సైన్యాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ అధికార పత్రిక ఒక కథనాన్ని ప్రచురించడం తెలిసిందే. ఇప్పటికే ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ వైఖరిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఉత్తర కొరియా చర్యలు, దాని నియంత కిమ్ మాటలు అమెరికాకు వ్యతిరేకంగా, ప్రమాదకరంగా మారుతున్నాయంటూ ట్రంప్ ట్విట్టర్ ద్వారా హోరెత్తించారు. ఉత్తరకొరియాను ఒక ధూర్త దేశంగా అభివర్ణించారు. ప్రపంచానికి ఆ దేశం ఒక పెనుముప్పుగా తయారైందన్నారు. ఆ దేశాన్ని బుజ్జగించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, వారికి అర్థమయ్యే భాష ఒకటేనని పరోక్షంగా యుద్ధ వ్యాఖ్యలు చేశారు. అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి జిమ్ మ్యాటిస్ ఉత్తరకొరియాను సమూలంగా నాశనం చేయడానికి కూడా వెనుకాడబోమని పేర్కన్నారు.

### ఆది పూజ్యో గణాధిపా..

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగివుండాలి. ఏ కార్యక్రమమైనా విజయవంతం కావాలంటే గణపతిని కోరుకుంటాం. ఏ కార్యక్రమమైనా ఆటంకం లేకుండా కొనసాగాలంటే గణపతి ఆశీస్సులు ఉండాలి. భగవంతుని ఆశిస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నానని తెలిపారు.

### గుండెపోటుతో ఎంపీ మృతి..

సోమవారం ఉదయం ఆరోగ్యం క్షీణించడంతో ఆయన కుటుంబ సభ్యులు కలకత్తాలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు కన్నీటిపర్యంతమయ్యారు. కాగా అహ్మద్ గతంలో కూడా గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు చేయించుకున్నట్లు సమాచారం.

రాజకీయ జీవితం..

కాగా నారదా స్టింగ్ కేసులో గల 12మంది నిందితుల్లో ఎంపీ అహ్మద్ కూడా ఒకరు. 2014లో ఈ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసు జరుగుతున్న సమయంలో అహ్మద్ పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. అహ్మద్ ఉల్బెరియా నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అహ్మద్ తృణముల్ కాంగ్రెస్‌లో చేరకముందు 1987,1996లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అహ్మద్ మరణం పార్టీకి తీరని లోటని తృణముల్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. ఎంపీ అహ్మద్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం ట్వీట్ చేశారు. అహ్మద్ మృతిపట్ల పలువురు కాంగ్రెస్, తృణముల్ కాంగ్రెస్ నేతలు సంతాపం తెలిపారు.

### పాదయాత్ర చేసి తీరుతా

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యానాలు ఆసక్తికరంగా మారాయి. అక్టోబర్ 27వ తేదీ నుంచి తను పాదయాత్ర చేపట్టనున్నట్టుగా జగన్ ప్రకటించారు. దీనికోసం వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలంటూ కోర్టుకు వెళ్లగా కోర్టు అందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. అయినా సరే తాను పాదయాత్ర చేపట్టి తీరుతానంటూ జగన్ తాజాగా ప్రకటించడం.. అటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో, ఇటు రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశంగా మారింది.

పాదయాత్రకు సంబంధించి ప్రణాళికలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత కోర్టు నుంచి అనుమతి తీసుకొనబోయి భంగపడ్డారు. క్విడ్ ప్రో కో కేసుల్లో జగన్ ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే తను పాదయాత్ర చేపడుతున్నాను అని, కేసుల విచారణలో వ్యక్తిగత హాజరు విషయంలో తనకు మినహాయింపును ఇవ్వాలని ఇటీవల జగన్ కోర్టును కోరారు. సుదీర్ఘకాలానికి అనుమతిని ఇవ్వాలని జగన్ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు కొట్టి వేసింది.

అంతేగాక.. విచారణకు హాజరు కాకుండా ఉండటానికే జగన్ పాదయాత్రను చేపడతాను అంటున్నారనే.. వ్యాఖ్యలు కూడా చేశారు న్యాయమూర్తి. ఆ విధంగా కోర్టు అనుమతి దక్కక పాదయాత్ర విషయంలో జగన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. అయితే తన పార్టీ కార్యకర్తల సమావేశంలో జగన్ పాదయాత్ర గురించి మరో ప్రకటన చేశారు. కచ్చితంగా పాదయాత్ర చేపడతాను.. అని ఆయన వ్యాఖ్యానించారు. మరి అక్టోబర్ నెలాఖరు అంటున్నారు కాబట్టి.. దానికి కొంత సమయం ఉంది. అప్పటిలోగా జగన్ తన పాదయాత్రకు కోర్టు నుంచి అనుమతి సంపాదిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

### 'కాపు' హామీలను విస్మరిస్తున్నారెందుకు?

రాష్ట్రం ఇచ్చారని పేర్కొన్నారు. టీడీపీలో ఉన్న కాపు మంత్రులు, నేతలు కూడా వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమ కాలంలో వ్యూహాత్మక మౌనం పాటిస్తే.. ముద్రగడను కొనేశామని విష్రపచారం చేస్తున్నారని, హామీలను నెరవేర్చాలని రోడ్డెక్కితే ముద్రగడ అమ్ముడుపోయాడని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2050 వరకు ముఖ్యమంత్రిగా ఉండాలని చంద్రబాబు, ఆయన కొడుకు తహతహలాడుతున్నారని ముద్రగడ వ్యాఖ్యానించారు.

### అత్యుత్తమ ఐటీ మంత్రి రామ్

వృద్ధికోసం ఆయన పనిచేస్తున్న తీరు నూతన భారతంకోసం కొత్త రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లుగా ఉంది.

ఐటీ పరిశ్రమను వినూత్న పంథాలో ముందుకు తీసుకువెళ్లేందుకు పలు కొత్త విధానాలు రూపొందించడం, కొత్త రోడ్ మ్యాప్‌తో మంత్రి కేటీఆర్ ముందుకు సాగుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్నది. ఆయన మంత్రి పదవి చేపట్టినప్పటినుంచి ఇది స్పష్టమవుతున్నది అని ప్రశంసించారు. అవార్డు గ్రహీత ఎంపికకోసం ఏర్పాటుచేసిన జ్యూరీ బృందం నిపుణులతో కూడుకొని ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను నిశితంగా గమనించడంతోపాటు పలువురు అధ్యయనవేత్తలతో కూడిన బృందం వాటిని విశ్లేషించడం, భాగస్వామ్యం పక్షాలతో చర్చించడం, స్కోచ్‌కు అంతర్గత బృందం ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ అవార్డుకు ఎంపిక చేశారు. స్కోచ్ సంస్థ 2003 నుంచి స్వతంత్రంగా ఆయా రాష్ట్రాలను అధ్యయనం చేస్తున్నది. ఆయా సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాల గురించి విశ్లేషిస్తున్నది. ఇలాంటి విశ్లేషణలో గతేడాది అన్ని రంగాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రంగా తెలంగాణ సర్కారును గుర్తించి, అవార్డు అందించిన సంగతి తెలిసిందే.

### నేతన్నకు ప్రభుత చేయూత

చేనేత వస్త్రాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని షోరూమ్ నిర్వాహకులు ఐతాస్ రాములు తెలిపారు.

### బీసీ విద్యార్థి పోరుగర్జన 12 నుంచి..

విద్యార్థి పోరుగర్జనలు నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈనెల 12న నల్గొండ జిల్లాల్లో ఇది ప్రారంభమవుతుందని తెలిపారు. బీసీ యువజన సంగం రాష్ట్ర కన్వీనర్ కనకాల శ్యామ్ కురుమ, మహేశ్ యాదవ్, పి.కిరణ్, కె.రాము, ఉప్పరి సుధాకర్, రాకేష్‌చారి, బి.మహేశ్‌గౌడ్, పొన్నం శివాజీ, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

# 'వాసవీ చరిత్ర'పై ఎస్‌కేపీడీలో పోటీలు

చెన్నై : జార్జిటౌన్ ఆదియప్ప నాయకన్ వీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం (ఎస్‌కేపీడీ) ఆధ్వర్యంలో నవరాత్రుల సందర్భంగా 'శ్రీవాసవీ చరిత్ర'పై కథానిక, గాన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌కేపీడీ పాలక మండలి సభ్యులు వూరా ఆంజనేయులు తెలిపారు. నగరంలోని వివిధ ధర్మ సంస్థల, వ్కెశ్య సంఘాల నిర్వాహకులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వాసవీ చరిత్ర గురించి నేటి యువతరానికి అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ నెల 15- 18 తేదీల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. తెలుగు, తమిళంలో కథానిక, గాన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొన్నవారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. మొదటి బహుమతిని ఒకరికి (ఒక గ్రాము బంగారు నాణెం), రెండో బహుమతిని ఇద్దరికి (తలా 20 గ్రాముల వెండి నాణెం), మూడో బహుమతిని ముగ్గురికి (తలా 10 గ్రాముల వెండి నాణెం) అందజేస్తామన్నారు. 25 సంవత్సరాలలోపు వారు, పైబడిన వారిని రెండు జట్లుగా విభజించి పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఆసక్తి ఉన్నవారు 2538 3598 ఫోన్ నెంబరులో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట నవరాత్రుల్లో ప్రతిరోజు మూడు సంగీత బ ృందాలకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ నెల 17న ఆదివారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు ఆలయంలో నిర్వహిస్తున్న 'కర్ సేవ'లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయం శుభ్రం చేయడంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# మిషన్ భగీరథతో స్వచ్ఛమైన తాగునీరు



తిమ్మాజీపేట : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందనుందని, మరో మూడు నెలల్లో ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరందించేందుకు పనులు జరుగుతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. తిమ్మాజిపేట మండలంలోని రాళ్లచెరువుతండా, ఆవంచ గ్రామాల్లో ఆయన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవంచలో నిర్వహించిన సమావేశంలో మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీటిని అందించడం వల్ల ప్రజలు అనారోగ్యానికి దూరంగా ఉంటారనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథకు శ్రీకారం చుట్టారన్నారు. దేశంలోని ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణాలో రూ.40 వేల కోట్లతో తెరాస ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నాగర్‌కర్నూల్, జడ్చర్ల నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, దీంతో పాలమూరు జిల్లా ప్రజల బతుకులు మారనున్నాయని అన్నారు. తెరాస ప్రభుత్వం రైతులకు యూరియా, విత్తనాల కొరతలేకుండా చర్యలు చేపట్టిందని, అనతికాలంలోనే రైతును రాజుగా చేసేందుకు ముఖ్యమంత్రి నడుంబిగించారన్నారు. ఆవంచ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తానని, ఇక్కడో ఆశ్రమ పాఠశాల ఏర్పాటుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సువర్ణ, మండల ఉపాధ్యక్షురాలు శ్రావణి, విండో అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మి, వెంకటమ్మ, ఎంపీటీసీ సభ్యులు జంగయ్య, తహశీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో రాంమూర్తి, ఏఈ బస్వలింగం, తెరాస నాయకులు రవీందర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## కేఎల్ఐ రెండో లిఫ్టు పరిశీలన..



కోడేరు : మండల పరిధిలోని జొన్నల బొగుడ జలాశయం వద్ద ఉన్న కేఎల్ఐ రెండో లిఫ్టును వ్యవసాయ శాఖ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఆదివారం జొన్నలబొగుడ జలాశయం వద్ద ఉన్న కేఎల్ఐ రెండో లిఫ్టు సర్జిపుల్, సంపువెల్‌తో పాటు మోటార్లను పరిశీలించారు. ఎన్ని మోటార్లు ఏర్పాటు చేశారు, అవి ఎలా పని చేస్తాయి అని మంత్రి జూపల్లి కృష్ణారావును పోచారం శ్రీనివాస్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాత పెండింగులో ఉన్న సంపువెల్, మోటార్ల బిగింపును వేగవంతంగా పూర్తి చేయించామన్నారు.అందుకు అయిదు మోటార్లు రన్ చేసి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎలాంటి సమస్య లేకుండా కృష్ణానదిలో నీరు వస్తే జలాశయాలను నింపే కార్యక్రమం చేపట్టవచ్చన్నారు.

# మాలలు రాజకీయంగా ఎదగాలి



దేవరకద్ర : మాలలు రాజకీయంగా ఎదగాలని మాల మహానాడు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సూచించారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మాల మహానాడు కార్యకర్తలు, ఉద్యోగుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణను రద్దు చేయాలన్నారు. జిల్లాలో 80వేలకు పైగా జనాభా ఉన్నా.. రాజకీయ నాయకులు ఓట్ల కోసం తపిస్తూ అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మాలలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అందిం చి ఆదుకోవాలన్నారు. కొత్త జనాభా లెక్కల ప్రకారం.. 23శాతం రిజర్వేషన్లు మాలలకు కల్పించాలని డిమాండ్ చేశారు.

# జగత్ రక్షకుడి సన్నిధిలో భక్తజనం

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహుడి సన్నిధిలో నిత్యారాధనలు భక్తుల ఆర్జిత పూజలు కొనసాగాయి. వారాంతపు సెలవురోజు కావడంతో జంట నగరవాసులు అధిక సంఖ్యలో క్షేత్ర సందర్శనకు వచ్చారు. బాలాలయంలో సుప్రభాతంతో తెరకెక్కిన సంప్రదాయ పర్వాలు శయనోత్సవంతో ముగిశాయి.

ప్రతిష్ఠామూర్తులకు హారతి నివేదన.. ఉత్సవమూర్తులకు నిజాభిషేకం.. కవచ విగ్రహాలకు స్వర్ణ పుష్పార్చన.. మండపంలో నిత్యకల్యాణం.. మహామండపంలో అష్టోత్తరం నిర్వహించారు.

సాయంత్రాన నిత్య కైంకర్యాల్లో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లను ముస్తాబు చేసి సేవోత్సవాన్ని నిర్వహించారు. రాత్రి ఆరాధన, సహస్రనామార్చన జరిపారు. మహామండపంలో దర్బార్ సేవోత్సవాన్ని నిర్వహించారు.

క్షేత్ర సందర్శనకు వచ్చిన భక్తులు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆ పూజలతో రూ.1.07లక్షలు చేకూరాయి.

2,800 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కుల తీర్చుకోవడంతో ఆలయ ఖజానాకు రూ.56వేలు జమయ్యాయని ఆలయ అధికారులు తెలిపారు.

# సీపీఎస్ విధానంతో ప్రభుత్వానికీ నష్టమే

## టీపీఆర్టీయూ నేత హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ : కాంట్రిబ్యూటరీ పింఛను స్కీం విధానంతో ప్రభుత్వానికి కూడా నష్టమేనని తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సీపీఎస్ విధానంలో ప్రభుత్వం జమ చేసే పదిశాతం డబ్బులో సగం చెల్లిస్తే ఉద్యోగికి పింఛను ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు అంశం రాష్ట్రల పరిధిలో ఉంటుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంలో కొత్త పింఛను విధానం రద్దు చేసుకునే అవకాశం ఉందని అన్నారు,. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో గ్రాట్యూటీని పునరుద్ధరించుకొన్నారని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో సీపీఎస్ రద్దు చేయాలని కోరిన ఉద్యమ నేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో దాన్ని రద్దు చేసుకోవడం పెద్ద విషయం కాదన్నారు. వెంటనే ప్రభుత్వం 28 ఉత్తర్వును రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఐచ్ఛిక సెలవులు 30 శాతం ఉపాధ్యాయులకు మాత్రమే ఇవ్వాలన్న నిబంధన సరికాదని అన్నారు. దీని కారణంగా ఉపాధ్యాయుల మధ్య బేధాభిప్రాయాలు వస్తాయని చెప్పారు. ఇలాంటి నిబంధనలను తొలగించి, పాత విధానం కొనసాగించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, బాల్‌రాజ్, రాష్ట్ర సహా అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, నాయకులు విజయభూషణ్, శ్రీధర్, శివయ్య, ఆనంద్‌రెడ్డి, రాఘవేంద్ర, సదానంద్, నాగిరెడ్డి, నాగరాజు, మహేష్‌కుమార్, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక కేంద్రాలు అన్నదాతలకు వారధిగా నిలవాలి

## ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మూడో వార్షికోత్సవం



మహబూబ్‌నగర్ : ఏరువాక కేంద్రం అన్నదాతలకు వారధిగా ఉండాలని పలువురు అధికారులు, రైతులు పేర్కొన్నారు. రైతుల అభివృద్ధికి శాస్త్రవేత్తలు బాటలు వేయాలని అన్నారు. మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డులోని ఏరువాక కేంద్రంలో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (రాజేంద్రనగర్) మూడో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నవాబుపేట మండలం గురుకుంట గ్రామానికి చెందిన రైతు నర్సింహారెడ్డి జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ముందుగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారి భాస్కరయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు యశ్వంత్, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. రామకృష్ణ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా.రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విశ్వవిద్యాలయ వార్షికోత్సవాలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూడేళ్లుగా పాలమూరు ఏరువాక కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కేంద్రం నుంచి సూచనలు, సలహాలు పొంది, వ్యవసాయంలో ప్రయోజనం పొందిన పలువురు రైతులు తమ అభిప్రాయాలను వివరించారు.

# ఎస్సైలుగా 19 మంది ఎంపిక

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో 19 మంది ఎస్ఐలుగా ఎంపిక అయ్యారు. పోలీసు ఉన్నతాధికారులు విడుదల చేసిన ప్రొవిజినల్ జాబితాలో ఈ మేరకు వివరాలు ఉన్నాయి. ఆర్ఎస్ఐ(ఏఆర్) విభాగంలో అయిదుగురు, సివిల్‌లో ఎనిమిది మంది ఎంపిక అయ్యారు. సివిల్‌కు ఎంపికైన వారిలో నలుగురు మహిళలు ఉండటం విశేషం. ఆర్ఎస్ఐ(టీఎస్ఎస్‌పీ)లో ఆరుగురు ఎంపిక అయ్యారు. అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం తుది జాబిత విడుదల అయ్యే అవకాశం ఉంది.

వీపనగండ్ల : ఎస్సై రాత పరీక్ష ఫలితాలు విడుదలకాగా వీపనగండ్లకు చెందిన లక్ష్మీనారాయణచారి ఏఆర్ ఎస్సైగా ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థిని గ్రామస్థులు అభినందించారు.

కల్వకుర్తి పట్టణం : కల్వకుర్తి పట్టణానికి చెందిన జయప్రసాద్ అనే యువకుడు ఎస్ఐ రాతపరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచాడు. జయప్రసాద్ పట్టణంలో శిక్షణ పొంది రాత పరీక్షకు హాజరయ్యాడు. రాతపరీక్షలో ప్రతిభ చూపిన జయప్రసాద్ ఎస్ఐగా ఎంపికయ్యారు.

పదర : తెలంగాణ పోలీసుశాఖ విడుదల చేసిన ఎస్సై రాత పరీక్ష ఫలితాల్లో టీఎస్‌సీఎస్పీ విభాగంలోని ఓపెన్ క్యాటగిరిలో నల్లమల ప్రాంతం మండల కేంద్రానికి చెందిన జాల లింగయ్య, కళమ్మల పెద్ద కుమారుడు జాలరాజు యాదవ్ ఎస్సైగా ఎంపికయ్యాడు. పోలీసుశాఖలో ప్రస్తుతం ట్రైనీ కానిస్టేబుల్‌గా ఉన్నాడు. తల్లిదండ్రులు తమ కుమారుడు ఎస్సైగా ఎంపికవ్వడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

గోపాల్‌పేట : పట్టుదలతో చదివితే ఎలాంటి పరీక్షల్లోనైనా విజయం సాధించవచ్చని నిరూపించారు ఇద్దరు ఆర్టీసీ ఉద్యోగుల కుమారులు. గోపాల్‌పేటకు చెందిన ఆర్టీసీ కండక్టర్ కుమారుడు పి.కృష్ణదేవ వనపర్తి ఆర్టీసీ డిపోలో కంట్రోలర్‌గా పనిచేస్తున్న వహీద్ కుమారుడు నవీద్ బీటెక్ పూర్తి చేశారు. ఆయనకు ఎస్సై ఉద్యోగంపైనే దృష్టి పడింది. ఎలాగైనా ఎస్సై ఉద్యోగాన్ని సాధించాలని ఇంటివద్దే ఉండి పట్టుదలగా చదివారు. కుమారుడు ఎస్సైగా ఎంపిక కావడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు





మహబూబ్‌నగర్ : లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ హైదరాబాదు వారు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డా.భీంపల్లి శ్రీకాంత్‌కు, హన్వాడ మండలం రామన్నపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎ.చంద్రశేఖర్‌ను రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి, పురస్కారాన్ని ప్రదానం చేశారు. హైదరాబాదులో నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో భీంపల్లి, చంద్రశేఖర్‌ను సత్కరించారు. ఉపాధ్యాయ రంగంలో వారు అందించిన సేవలను గుర్తించిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఈ మేరకు వారికి పురస్కారం అందించారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్.నరేందర్‌రెడ్డి, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కె.జనార్దన్‌రెడ్డి, సమన్వయకర్త లయన్ ఎస్.సుధాకర్‌రెడ్డి, లయన్ చెన్నకిషన్‌రెడ్డి తదితరులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా భీంపల్లి, చంద్రశేఖర్‌లను జిల్లాకు చెందిన లయన్ నటరాజ్, జోనల్ క్లబ్ ఛైర్మన్ శ్రీహరి, అధ్యక్షుడు శ్రీనివాస్, విద్యావేత్త జలజం సత్యనారాయణ, లక్ష్మణ్‌గౌడ్, కవి కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నారాయణగౌడ్, మోహన్‌గౌడ్ తదితరులు అభినందించారు.

# సంప్రదాయ ఓనం పూజలకు ఏర్పాట్లు

## పలు ప్రాంతాల్లో నిర్వహించుకోనున్నన కేరళ వాసులు



మహబూబ్‌నగర్ : కేరళ సంప్రదాయ పండుగ ఓనం పర్వదినానికి పాలమూరు జిల్లా ముస్తాబయ్యింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈ పండుగను జరుపుకోనున్నారు. విద్యా, ఉద్యోగ, వ్యాపార, ఉపాధి నిమిత్తం ఆయా ప్రాంతాల్లో స్థిరపడిన కేరళీయులు సోమవారం ఈ సంప్రదాయ వేడుకను జరుపుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకొన్నారు. కేరళ రాష్ట్రంలోనే పెద్ద పండుగగా ఓనంను నిర్వహిస్తారు. ఈ వేడకకు పురాణ ప్రాశస్త్యం ఉంది. భగవత్ స్వరూపుడుగా భావించే బలిచక్రవర్తి దివి నుంచి భువికి దిగివస్తాడని కేరళీయుల నమ్మకం. అందుకే ఆ రోజు ప్రతి ఇంటా స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకొనే ఈ ఉత్సవం అందరినీ ఆకట్టుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగలాగే కేరళ రాష్ట్రంలో ఓనంను విశిష్టంగా జరుపుకొంటారు. వారం పదిరోజుల పాటు విశేష పూజలు, ఆటపాటలతో గడుపుతారు. రంగు రంగుల పువ్వులతో, దీపాలతో ఇంటిని, పరిసరాలను అలంకరించుకుంటారు. ఈ పర్వదినాన ప్రజలను పలుకరించేందుకు బలిచక్రవర్తి దర్శనమిస్తాడని కేరళ వాసుల నమ్మకం. చివరి రోజు తిరు ఓనంతో పర్వదినం ముగుస్తుంది. ముగింపు రోజున ఘుమఘుమలాడే ప్రత్యేక వంటకాలు చేస్తారు. ఆడ పడుచులు సంప్రదాయ తెల్ల చీరలు ధరించి కైకొట్టుకళి నృత్యం చేస్తారు. పురుషులు పంచె కట్టుతో వివిధ ఆటలతో సరదాగ గడుపుతారు. ఆటపాటలే కాకుండ సంప్రదాయ నృత్యాలు విశేషంగా ఆకట్టుకుంటాయి.

ఉమ్మడి జిల్లా పాలమూరు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో స్థిపరడిన కేరళీయుల ఆధ్వర్యంలో ఓనంతో పర్వదినంను నిర్వహించనున్నారు.

మహబూబ్‌నగర్ పట్టణం, మక్తల్, వనపర్తి, నారాయణపేట తదితర ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా చేసుకోవడానికి అక్కడి కేరళ వాసులు ఏర్పాట్లు చేసుకొన్నారు. మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ నర్సింగ్ కళాశాలలో కేరళ విద్యార్థినులు ఓనం పండుగను ఘనంగా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక కార్యక్రమాలు జరుపుకోనున్నారు.

బలిచక్రవర్తి వేషధారణ, సంప్రదాయ వంటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను చేసుకోవడానికి ముస్తాబయ్యారు. ఓనం వేడుక సందర్భంగా ఎస్వీఎస్ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# అరవై ఏళ్లలో ప్రాజెక్టుల ఆలోచన ఎందుకు రాలేదు?



తిమ్మాజీపేట : దేశంలో, రాష్ట్రంలో అరవై ఏళ్లపాటు పాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టులను నిర్మించాలన ఆలోచన ఎందుకు రాలేదో చెప్పాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామ శివారులో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలోనూ అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీకి అప్పట్లో ప్రాజెక్టులను నిర్మించి రైతులకు మేలు చేయాలన్న స్పృహ కరవైందన్నారు. ప్రాజెక్టులను నిర్మించి తెలంగాణ ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన నేడు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వచ్చిందని, అనుకున్నదే తడువుగా శరవేగంగా ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్నారన్నారు. దీన్ని చూసి జీర్ణించుకోలేక అనవసర విమర్శలను గుప్పిస్తూ ప్రజల్లో చులకన అవుతున్నారని దుయ్యబట్టారు. రైతులు పండించే ప్రతి గింజకు పైసలొచ్చే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మార్కెట్ గోదాంల నిర్మాణం, రైతు సంఘాల ఏర్పాటు, పెట్టుబడులకు నగదు అందించే పథకం, విత్తనాలు, యూరియా కొరతలేకుండా తెరాస ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టిందన్నారు. ఇంత చేసిన తెరాసపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు సరైనవి కావన్నారు. వారికి రైతులే బుద్ధిచెబుతారన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే కొద్దిరోజుల్లో కోనసీమను తలదన్నే రీతిలో ఉమ్మడి పాలమూరు తయారు కానుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా నల్గొండకు నీళ్లు పంపే ప్రయత్నాలు చేస్తున్నారని, మన నీళ్లన్నీ ఎత్తుకెళ్తున్నారని ప్రతిపక్షాలు లేనిపోని ప్రచారం ప్రారంభించాయన్నారు. మరో మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని, వారికి ప్రజలేబుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కల్వకుర్తికి నీళ్లు ఇస్తలేరనడం సరికాదని, సెప్టెంబరు 1వ తేదీన నూతనంగా విడుదలైన జీవో ప్రకారం మాడ్గులకు ఈ కాల్వలను పొడగించనున్నామన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే రాములు, జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజితారెడ్డి, మిడ్జిల్ ఎంపీపీ దీపారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతి, తెరాస నాయకులు గోపాల్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, ఉద్యానవన శాఖ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ నిర్మల, పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

# కొంత లాభం, ఎంత నష్టం

పెద్ద నోట్ల రద్దుపై ఎట్టకేలకు ఆర్బీఐ నోరు విప్పింది. నల్లధనంపై బ్రహ్మాస్త్రంగా మన పాలకు లు చేసిన ప్రచారహోరులో నిజమెంత అన్నది ఇప్పుడిప్పుడే గణాంకాల రూపంలో వెలుగులో కి వస్తున్నది. రద్దయిన పెద్దనోట్లలో 99శాతం ఖజానాకు చేరాయని ఆర్బీఐ తొమ్మిది నెలల తర్వాత బయటపెట్టింది. చలామణిలో ఉన్న నోట్ల విలువ 15.44 లక్షల కోట్లు అయితే, అం దులో15.28లక్షల కోట్లు డిపాజిట్ అయ్యాయని తెలిపింది. 1000 రూపాయల నోట్లలో 1.4 శాతం మాత్రమే తిరిగి రాలేదని చెబుతూ, దాదాపు 99 శాతాన్ని తిరిగి రాబట్టామని ఘనతగా చెప్పుకున్నది. 500 నోట్ల సంగతి ఇంకా చెప్పలేదు. మరోవైపు దీన్నే పెద్ద ఎత్తున డబ్బు బ్యాంకు ల్లో జమకావటం వల్ల రహస్యం అనేది తొలిగిపోయిందని, ఇది మన ఆర్థిక మంత్రి సాధించి న ఘనకార్యంగా చెప్పుకొచ్చారు. అయితే ఇన్నాళ్లు గడిచాక సాధించింది ఇదీ అని చెప్పుకోలేని స్థితిలో ఇప్పు డు ఆర్బీఐ, ప్రభుత్వాధినేతలు చెబుతున్న కబుర్లు ఎవరికైనా ఆగ్రహం తెప్పిస్తా యి. నిజానికి కరెన్సీ లెక్కపెట్టడానికి ఇంత సుదీర్ఘ సమయం తీసుకోనవసరం లేదు. ఆ డబ్బం తా ఒకేచోట, ఒకేరోజు జమయ్యిందేమీ కాదు. ప్రతి రోజూ ప్రతి బ్యాంకులోనూ లెక్కలు సరిచూసుకుంటూనే కరెన్సీ తీసుకుంటారు. ఒకటికి పదిసార్లు సరిచూసుకుంటారు. జమ అయిన వివరాలు ఎప్పటికప్పుడు చేరవేయాల్సిన చోటుకు చేరవేస్తారు. ఇలా అందజేసిన వివరాలన్నీ ఆర్బీఐకి చేరుతూనే ఉంటాయి. గడువు ముగిసిన వెంటనే ప్రభుత్వానికి వివరాలివ్వటం ఆర్బీఐకి కష్టమైన పనేమీ కాదు. ఎంత లెక్కలు వేసినా ఒకటి రెండు రోజులకు మించిన పని కాదు. ఈ మాత్రానికే ఇంత ఆలస్యం చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా జమ అయిన నోట్ల వివరాలివ్వటం హాస్యాస్పదం.

నిరుడు నవంబర్ 8న రాత్రి పొద్దుపోయిన తర్వాత ప్రధాని నరేంద్రమోదీ పెద్ద నోట్ల రద్దు ప్రకటన చేస్తూ ఇక రేపటి నుంచి శు భోదయమే అన్నారు. నల్లకుబేరులు తెల్లమొఖాలేస్తారని, నల్లధనమంతా మాయమై సంపదంతా ప్రజలందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కరెన్సీ వ్యవస్థలో మూడు లక్షలకోట్ల మేర నల్లడ బ్బు ఉన్నదని, దాన్నంతా లెక్కలు చెప్పలేని వారం తా దాన్ని వదులుకుంటారని నమ్మబలికారు. దీం తో పెద్ద నోట్ల రద్దు పర్యవసానాలు అనుభవంలోకి రాని ప్రజలు తెల్లారి రోజువారీ జీవితం ఆరంభించటంతోనే వారి కష్టాలు మొదలయ్యాయి. చేతిలో ఉన్న పెద్ద నోట్లు చిత్తుకాగితాలై పోయాయి. దైనందిన అవసరాలు కూడా తీరని గడ్డు పరిస్థితి ఎదురైంది. ఇక పెండ్లీలు, ఇతర శుభకార్యాలు, నిర్మాణా ల కోసం ఇంట్లో డబ్బు దాచుకున్న వారిదైతే అరణ్యరోదనైంది. దైనందిన అవసరాలు తీర్చుకోవటం కోసం కావాల్సిన కొత్తనోట్లకోసం బ్యాంకుల ముం దు రాత్రి, పగలు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉద్యోగాలు, పనులు మాని బ్యాంకుల ముందు లైన్లలో నిలబడిన వారికి కూడా విడుతల వారీగా బ్యాంకులు ఇచ్చే డబ్బు దేనికీ సరిపోక జనాలు పడిన యాతన అంతా ఇంతా కాదు. మూ తపడిన ఏటీఎంలు తెరుచుకోవటానికి, పరిమితంగానైనా అవసరాలు తీర్చుకోవటానికి డబ్బు చేతికి అందడం అనేది చాన్నాళ్లే పట్టింది. సుమారు 103 మంది బ్యాంకుల ముందు నోట్లకోసం లైన్ల లో నిలబడి ప్రాణాలు వదిలారంటే పెద్దనోట్ల రద్దు సృష్టించిన ఉపద్రవం తక్కువేమీ కాదు. ఇంత జరిగినా రిజర్వుబ్యాంకు తన వార్షిక నివేదికలో పెద్ద నోట్ల పర్యవసానానికి చివరిపేజీల్లో స్థానం కల్పించింది. ఇది ఏమాత్రం ప్రాధాన్యం లేని విషయంగా దాచిపెట్టే ప్రయత్నం చేయటమే విడ్డూరం. కొసమెరుపుగా దేశవ్యాప్తంగా ఉన్న నాలుగువేల ఖజానాల్లో జమ అయిన కరె న్సీ నోట్ల లెక్కలను సరిచూసుకున్న తర్వాత ఇప్పుడు చెబుతున్న గణాంకాలు మారొచ్చని చెప్ప టం హాస్యాస్పదం. అవినీతికీ, నల్లడబ్బుకూ ముకుతాడు వేయటానికి పెద్దనోట్ల రద్దు ఓ మహాయజ్ఞంగా ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదానికి అడ్డుకట్ట అన్నారు. శ్రీమంతులకు, నిజాయితీపరులకు మధ్య సాగే మహాసంగ్రామం అన్నారు. కానీ జరిగిందేమిటన్నది కండ్లముందు కనిపిస్తూనే ఉన్నది. చలామణిలో నల్లడబ్బు దాదాపుగా లేదని తేలిపోయింది. తిరిగిరాని నోట్లు కేవలం 16వేల కోట్లే. ఇదే నల్లధనం విలువ జీడీపీలో 0.1శాతమే. కానీ నోట్ల రద్దుతో జీడీపీలో ఒకశాతం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. స్థూలంగా చూస్తే పెద్ద నోట్ల రద్దుతో పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. ఉపాధి కల్పన మందగించింది. వృద్ధిరేటు పడిపోయింది. అయితే కేవలం రాజకీయ కారణాలతోనే విమర్శలకు దిగి పెద్దనోట్ల రద్దు అనేదే పనికిమాలిన చర్యగా కొట్టిపారేయటం అనుచితమైనది. జవాబుదారీతనం, పారదర్శకత లేని ఆర్థిక కార్యకలాపాలే ప్రధాన స్రవంతిగా సాగే ఆర్థిక వ్యవస్థ ఎన్నటికీ, ఎవరికీ మంచి చేయదు. ఆర్థిక అరాచకత్వాన్ని పెంచటమే కాదు, ఆర్థిక అంతరాలను పెంచిపోషిస్తుంది. కాబట్టి అలాంటి చీకటి వ్యవహారాలను ఎప్పుడైనా అడ్డుకట్ట వేయాల్సిందే. మన పాలకులు చెబుతున్నంత లేకున్నా ఎంతో కొంత ప్రయోజనం ఒనగూరిందన్నది వాస్తవం.

# భూమికి తప్పిన పెను ప్రమాదం



భూమికి పెను ప్రమాదం తప్పింది. అంత రిక్షంలో భూ కక్ష్యకు చేరువలో తిరుగుతున్న ఫ్లొరెన్స్ అనే ఉల్క భూమికి అతి చేరువగా వచ్చింది. ఫ్లొరెన్స్‌తో పాటు దాని కక్ష్యలో ఉన్న రెండు చంద్రులు కూడా భూమికి చేరువగా వచ్చినట్లు నాసా పేర్కొంది. భూమికి 4.4 మిలియన్ మైళ్ల దూరం నుంచి ఉల్క వెళ్లినట్లు చెప్పింది. 1890 నుంచి ఈ ఉల్క ఇలా భూమికి చేరువగా వస్తోందని తెలిపింది. అయితే, శనివారం భూమికి ఈ ఉల్క అత్యంత చేరువగా వచ్చిందని వివరించింది. ఈ ఉల్క సైజు దాదాపు మూడు మైళ్లు లేదా 30 ఈజిప్టు పిరమిడ్ల సైజుకు సమానంగా ఉంటుందని వెల్లడించింది.

1981లో ఈ ఆస్టరాయిడ్‌ను అంతరిక్ష పరిశోధకులు తొలిసారిగా గుర్తించారు. ఫ్లొరెన్స్ నైటింగేల్ పేరు మీదుగా ఫ్లొరెన్స్ ఆస్టరాయిడ్ అని దీనికి నామకరణం చేశారు. ప్యూర్టోరికోలో గల అరేకిబో అబ్జర్వేటరీకి చెందిన ఆస్ట్రోనా మర్లు ఈ ఉల్కపై అధ్యాయనం చేస్తున్నారు. 2017లో భూమికి అతి చేరువగా వచ్చిన ఈ ఉల్క తిరిగి 2,500వ సంవత్సరంలో భూమికి చేరువగా వస్తుందని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రతి 2 వేల సంవత్సరాలకు ఒక్కసారి అంతరిక్షంలోని ఫుట్‌బాల్ మైదానం అంత వెడల్పు గల ఓ ఉల్క భూమిని ఢీ కొడుతుందని చెప్పారు.

కేవలం 10 లక్షల సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే మానవ మనుగడకు ముప్పు వాటిల్లేంత పెద్ద ఉల్క భూమిని ఢీ కొడుతుందని వివరించారు. గతేడాది కారు సైజులో ఉన్న ఓ ఉల్క భూమి వైపు దూసుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, వాతావరణంలోకి ప్రవేశిం చడం వల్ల వాయు రాపిడికి అది భూమిని ఢీ కొట్టే లోపే మండిపోయింది.

# 3 రష్యా కాన్సులేట్ల స్వాధీనం



వాషింగ్టన్: అమెరికా-రష్యాల మధ్య దౌత్య సంబం ధాలు మరింత దిగజారాయి. శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, వాషింగ్టన్‌ల్లోని రష్యా దౌత్య కార్యాలయాలను అమెరికా శనివారం స్వాధీనం చేసుకుంది. రెండు రోజుల్లో వీటిని ఖాళీ చేయాలంటూ ట్రంప్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. గత నెలలో తమ దేశంలోని అమెరికా దౌత్య సిబ్బందిని రష్యా సగానికి పైగా తగ్గించింది. దీనికి ప్రతిగా ట్రంప్ ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుంది. దౌత్య కార్యకలాపాలకు రష్యా ఈ కార్యాలయాలను ఇకపై ఉపయోగించుకోవడానికి వీల్లేదని ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

భద్రత, నిర్వహణ సహా ఈ మూడు కార్యాలయాలూ పూర్తి స్థాయిలో తమ అధీనంలోనే ఉంటాయని స్పష్టం చేశారు.

ప్రభుత్వ అనుమతి ఉంటే తప్ప వీటిల్లోకి రష్యా దౌత్యవేత్తలకు ప్రవేశం కల్పించమన్నారు. దీనిపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాళీ చేయకపోతే తమ దౌత్య కార్యాలయం తలుపులు బద్దలు కొడతామని ఎఫ్‌బీఐ హెచ్చరించిందని రష్యా ఆరోపించింది. అమెరికాది దూకుడు చర్యగా అభివరి?ంచింది. అయితే ఈ ఆరోపణల్లో నిజం లేదని అమెరికా పేర్కొంది. రష్యా ఎంబసీ ప్రతినిధుల సమక్షంలో ప్రభుత్వ అధికారులు ఈ మూడు కార్యాలయాలను తనిఖీ మాత్రమే చేసినట్టు సంబంధిత అధికారి తెలిపారు.

# మద్యంపానం ఆడవాళ్లకంటే మగవాళ్లకే ఎక్కువ హాని



లండన్: ఎక్కువ స్థాయిలో ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఆడవాళ్లకంటే త్వరగా మగవాళ్లకే ఎక్కువ హాని కలుగుతోందని శాస్త్రవేత్తల తాజా సర్వేలో వెల్లడైంది. యూరోపియన్ కాలేజ్ నిర్వ హించిన న్యూరోసైకో ఫార్మకాలజీ వార్షిక సదస్సులో ఫిన్‌లాండ్ శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఎక్కువ స్థాయిలో అల్కాహాలిక్ సేవించే ఆడ, మగవాళ్ల మెదడు పనితీరులో చాల మార్పులు గమనించామని తూర్పు ఫిన్లాండ్ యూనివర్సిటీ శాస్త్రవేత్త అవుటి క్యారే తెలిపారు. దీరెకాలికంగా మద్యం సేవించడం యువత ఆరోగ్యానికి హాని కరమని, ఆడవాళ్ల మెదడు పనితీరులో కంటే మగ వారి మెదడు పనితీరులో సమూల మార్పులు చోటు చేసుకోవడం గుర్తించామని ఆయన పేర్కొన్నారు.

మద్యం ఎక్కువగా సేవించే ఒకే వయస్సు గ్రూప్‌కు చెందని కొంతమంది యువతులను, యువకులను ఒక గ్రూప్‌గా, తక్కువగా ఆల్కహాల్ తీసుకునే మరి కొంతమంది రెండో గ్రూప్‌గా విభజించి వారి మెదళ్ల పనితీరును పరిశీలించమన్నారు. ఆల్కహాల్ తీసుకునే గ్రూప్ కంటే తీసుకునే వారి మెదడు పనితీరులో చాల మార్పులు సంభవించాయని క్యారే తెలిపారు. ఇక ఆల్కహాల్ తీసుకునే గ్రూప్‌లో ఆడవారి కంటే మగవారి మెదడు స్పదించే తీరులో ఎక్కువ వ్యత్యాసం కనపడిందని పేర్కొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో ప్రమాదం

## ముగ్గురు మృతి

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పోలీసులు సహా ముగ్గురు మ ృతి చెందారు. చంపావతి జిల్లా మతియాని గ్రామంలో జరిగే పండుగలో పాల్గొనేందుకు సశాస్త్రసీమ బల్(ఎస్ఎస్‌బి) సభ్యులు వాహనంలో ప్రయాణిస్తుండగా ఘటీఘాట్ వద్ద లోతైన కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మ ృతి చెందారు. వారిని మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన హెడ్ కానిస్టేబుల్ సందీప్‌కుమార్ మిశ్రా(35), రాజస్థాన్‌కు చెందిన కానిస్టేబుల్ ఆంచల్ సింగ్(25), వాహనం డ్రైవర్ రాజుభండారి(35)గా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ఎస్‌బీ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారని చంపావతి పోలీసులు తెలిపారు.

## కవి సమయం

# 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్
సెల్ నెం:9849213779

# పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి :చతుర్దశి ఉ.11.50;
ధనిష్ఠ మ.2.02; రా.వ.9.06ల 10.40

మంగళవారం
05-09-2017

**మేషం :** అంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రులతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం :**మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య :** నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్య క్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల :** కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం :** స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు :** చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం :**పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం పీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం :** మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

## సంకీర్తన

# భక్తి వాఙ్మయంలో భజగోవిందం



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడు తోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకములగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరా వతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బన్ధ్), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధ పడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచర ణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనం దినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# మొక్కలతోనే మానవాళి మనుగడ

## డీఎఫ్‌వో బాలమణి



దేవునిపల్లి : మొక్కలతోనే మానవాళి మనుగడ ఉంటుందని అటవీశాఖ అధికారిణి బాలమణి పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవునిపల్లి కాకతీయ నగర్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ...మొక్కల పెంపకానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలన్నారు. మొక్కలను సంరక్షించినప్పుడే ఫలితం ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో చెట్లు దోహదం చేస్తాయన్నారు. హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం కాలనీలో డీఎఫ్‌వో, సర్పంచి నిట్టు వెంకట్‌రావు, కాలనీ వాసులు కలిసి 300 మొక్కలు నాటారు. కాలనీవాసులు డీఎఫ్‌వో, సర్పంచును ఘనంగా సన్మానించారు. స్థానిక వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కాలనీవాసులు భూపతి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, శర్మ, ప్రభాకర్, రాములు, స్వామి, నరేందర్, బ్రహ్మం, నర్సింలు, నరేందర్‌రెడ్డి, కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివితే లక్ష్య సాధన

## జేపీఎన్‌సీఈ ఛైర్మన్ కేఎస్ రవికుమార్




మహబూబ్‌నగర్ : లక్ష్యంతో చదివితే ఉద్యోగం తప్పనిసరిగా వస్తుందని జేపీఎన్‌సీఈ కళాశాలల ఛైర్మన్ కేఎస్ రవికుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ మండలం చౌదర్‌పల్లి వద్దగల జేపీఎన్‌సీఈ కళాశాలలో నిర్వహించిన తల్లి దండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ చదువు, భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థి తాను తీసుకున్న బ్రాంచిలో సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలన్నారు. ఇష్టంతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని, తదనంతరం మంచి కంపెనీల్లో ప్రతిభ కనబరిచి ఉద్యోగం సంపాదిస్తారన్నారు. ఇదంతా లక్ష్యంతో చదివితేనే సాధ్యమని అన్నారు. విద్యార్థులు మంచి భాషతో పాటు ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. జేపీఎన్‌సీఈ పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు, గుర్తింపు పొందిన కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన తీరును ఈ సందర్భంగా రవికుమార్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా.లింగన్‌గౌడ కులకర్ణి, కళాశాల ప్రిన్సిపల్ డా.మురళి, పూర్వ విద్యార్థులు సాహిత్య కిరణ్, రోహిత్, అన్నపూర్ణ, పల్లవి, కుమార్, మురళి, భరత్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

ఇందూరు : బీసీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడు వెంకులు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్‌లు జిల్లా కేంద్రంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షునిగా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా సాయిలు, పురుషోత్తం, రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి వీర్‌కుమార్, కార్యదర్శులుగా టీవీ రోజా, శైలేందర్, సురేందర్, వరలక్ష్మి, రవి, సంయుక్త కార్యదర్శిగా రాజు గౌడ్ ఎన్నికయ్యారు. వీరిని బీసీ సంఘం నాయకులు అభినందించారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి రోజా తెలిపారు.

# కమిటీల పేరుతో రైతుల మధ్య విద్వేషం

## సీపీఐ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ



పాలమూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతు సంఘాల ఏర్పాటులో ప్రజాస్వామ్య పద్ధతులు పాటించడం లేదని, కమిటీల పేరుతో గ్రామాల్లో రైతుల మధ్య విద్వేషం పెంచే విధంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంఘాల పేరుతో తెరాసను బలోపేతం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, నీటి సంఘాలు, మత్స్యకారుల కమిటీలు ఉండగా వీటిని కాదని సమాంతరంగా తెరాస కార్యకర్తలకు ఉపాధి కేంద్రాలుగా రైతు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతు జపం చేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు.

వేలాది కోట్ల రూపాయ లు తెరాస కార్యకర్తలకు కట్టబెట్టేందుకు రైతు సమాఖ్యలకు నామినేట్ చేస్తున్నారని తెలిపారు.

సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పరమేశ్వర్, తెలంగాణ రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, బాలకిషన్, రమేష్, బాలకిషన్, రామకృష్ణ, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేతో తీరనున్న రైతుల వెతలు

## దస్త్రాల నవీకరణతో పూర్తి పారదర్శకం

హైదరాబాద్ : దశాబ్దాలుగా నలుగుతున్న భూ వివాదాలకు ఇక తెర పడనుంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాలతో జిల్లా యంత్రాంగం భూ దస్త్రాల ప్రక్షాళన దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. సమగ్రమైన భూ విధానాన్ని రూపకల్పన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ నుంచి వూరూరా సర్వేకు శ్రీకారం చుట్టనుంది. ఈ విధానంతో రైతులు, పట్టాదారుల వెతలు తీరడంతో పాటు అసలు హక్కుదారుకు కొండంత బలం చేకూరనుంది. భూమి దస్త్రాల నవీకరణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దీనిలో భాగంగానే సమగ్రంగా భూములను నవీకరణ చేసిన కలెక్టర్ నుంచి తహశీల్దారు వరకు పారితోషికాలను కూడా ఆగస్టు 31న రాష్ట్ర రాజధానిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఈ నెల 9వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో రైతు సమన్వయ సమితుల ఏర్పాటు.. ఆ తర్వాత 15వ తేదీ నుంచి డిసెంబరు వరకు భూ రికార్డుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇప్పటికే రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో భూ సమగ్ర సర్వే కోసం అధికారులు సన్నాహాలు మొదలు పెట్టారు. జిల్లాలో 26 మండలాలు ఉండగా 468 గ్రామ పంచాయతీల పరిధిలో 536 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో సర్వే జరగనుంది. దీనికోసం గాను 9 గ్రామాలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని భూ రికార్డులను సవరించి, ఆన్‌లైన్ ప్రక్రియ చేపడతారు. ఈ సర్వే ఆధారంగానే రైతుకు పెట్టుబడిని అందించే వీలుంటుంది. దీంతో రైతు సమగ్ర సర్వే ప్రాధాన్యత సంతరించుకుంది.



ప్రస్తుతం పలువురు పట్టాదారులు మరణించినప్పటికీ ఆ భూములు వారి వారసులకు మార్పిడి జరగకుండా ఉండిపోయాయి. పాత పేరుతోనే కొనసాగుతున్నాయి. పట్టా మార్పిడీలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. 1బీ రికార్డు ప్రకారం జిల్లాలో 10,85,709 మంది రైతులు ఉన్నారు. కొన్ని ఖాతాలు ఇప్పటికీ మార్పులు జరగకపోవడంతో రైతుల సంఖ్యలో తేడాలు కనిపిస్తున్నాయి. రెవెన్యూ రికార్డుల్లో భూములు ఉండి క్షేత్రస్థాయిలో భూమి లేకపోవడం, సర్వే నంబరులో గల భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా రెండు సార్లు, మూడుసార్లు నమోదు చేసి నకిలీ పాసుపుస్తకాలు కూడా జారీ అయిన సంఘటనలు ఉన్నాయి. వీటికి తోడు దశాబ్దాల కాలంగా రెవెన్యూ రికార్డులు ఒకే విధంగా ఉండిపోయాయి. దీని కారణంగా నిత్యం భూ వివాదాలు చోటుచేసుకొంటున్నాయి. వీటిని గుర్తించిన ప్రభుత్వం భూ సమగ్ర సర్వేను పూర్తిస్థాయిలో చేపట్టి.. ఇక నుంచి పారదర్శకంగా ఉండేలా నవీకరణ చర్యలు చేపట్టింది.

## బ్యాంకు రుణం లేదు.. బీమా లేదు... అధికారుల సహాయం లేదు

# దిక్కుతోచని స్థితిలో కౌలురైతు

మహబూబ్‌నగర్ : కౌలురైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 27 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి సరైన గుర్తింపు లేకపోవడంతో నిండా మునుగుతున్నారు. అప్పులు చేసి పంటలు వేస్తున్నారు. బీమా ఉండదు. ప్రకృతి వైపరీత్యాలు వస్తే పంటను వదులుకోవాల్సిందే. ఎలాంటి నష్ట పరిహారం రాదు. దీంతో దేవునిపై భారం వేసి కౌలు రైతులు రోజులు గడుపుతున్నారు.

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రైతు పేరు సీహెచ్.కృష్ణయ్య. మూడెకరాలు కౌలుకు తీసుకున్నారు. ఎకరన్నరలో పెసర, మరో ఎకరన్నరలో వరినాట్లు వేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు కార్డు లేదు. దీంతో బ్యాంకర్లు రుణాలు ఇవ్వలేదు. బీమా గురించి అసలే తెలియదు. ఫసల్ బీమా యోజనపై అవగాహన కూడా లేదు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చి పంట నష్టపోతే బీమా రాదు.

మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి సుమారు రూ.1.50 లక్షలు అప్పు చేసి పంటలను సాగు చేస్తున్నారు. యజమానికి ఎకరానికి రూ.3 వేలు చెల్లించాలి. రుణాలు లేవు. బీమా చేయలేదు. వర్షాధార పంటలు వేయడంతో సమయానికి వానలు పడకపోతే నష్టపోవాల్సిందే.

జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్ కౌలుకు భూమి తీసుకొని ఐదెకరాల్లో మొక్కజొన్నను వేశారు. ఎకరాకు రూ.10 వేల చొప్పున అయిదెకరాలకు రూ.50 వేలు ఖర్చు చేశారు. అప్పు చేసి పంట పనులు ప్రారంభించారు. ఆశించిన స్థాయిలో వర్షాలు రాకపోవడంతో మొక్కజొన్న పంట ఎండిపోయింది. బీమా అంటే తెలియదు. దీంతో ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో 6,500 మంది, నాగర్‌కర్నూల్ జిల్లాలో 5,400 మంది, జోగులాంబ గద్వాల జిల్లాలో 10,060, వనపర్తి జిల్లాలో 4,800 మంది కౌలు రైతులు ఉన్నారు. వీరికి ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. భూ యజమాని వద్ద తెల్ల కాగితంపై రాసుకుని కౌలుకు వ్యవసాయం చేస్తున్నారు. దీంతో బ్యాంకర్లు రుణాలు అందించడం లేదు. అప్పులు చేసి పంటలను వేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు మూడు లక్షల హెక్టార్లలో కౌలు రైతులు పంటలను సాగు చేస్తున్నట్లు అధికారుల అంచనా. వరి, పత్తి, మొక్కజొన్న, జొన్న, కందులు, మిర్చి, వేరుశనగ తదితర పంటలను ప్రతి ఏడాది రబీ, ఖరీఫ్‌ల్లో వేస్తున్నారు.

ఈ ఖరీఫ్‌లో చాలామంది కౌలు రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి పంటలను వేశారు. ప్రస్తుతం మొక్కజొన్న వేసిన కౌలు రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. వర్షాలు లేకపోవడంతో మొక్కలు ఎండిపోయాయి. సగం దిగుబడి కూడా రావడం గగనంగా మారింది. పైగా వడ్డీలకు తీసుకొచ్చిన డబ్బులను చెల్లించాలి. భూ యజమానికి కౌలు డబ్బులు ఇవ్వాలి. అసలే బ్యాంకు రుణాలు లేక, బీమా దరఖాస్తు చేసుకోక రైతులు సతమతమవుతున్నారు. దీంతో కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

## వస్త్రాల కొనుగోళ్లలో సంఘాల మాయ కార్మికులపై భారం

రామన్నపేట : చేనేత సహకార సంఘాలకు కార్మికులు విక్రయించిన వస్త్రాలకు నగదు చెల్లింపులో ఆయా పాలకవర్గాలు అనధికారికంగా విధిస్తున్న కోత వారి పొట్టగొడుతోంది. ప్రభుత్వ ధర ప్రకారం బెడ్‌షీట్‌లు కొనుగోలు చేస్తున్న సహకార సంఘాల పాలకవర్గాలు కార్మికులకు బిల్లుల చెల్లింపులో 8 శాతం వరకు కోత విధిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయమై తాజాగా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన పలువురు చేనేత జౌళి శాఖ ఏడీకి ఫిర్యాదు చేశారు. ఒక్కో బెడ్‌షీట్‌పై రూ.40 వరకు ధర తగ్గించి తమకు చెల్లిస్తున్నారని, అలా సంఘాల ఖజానాలలో రూ.లక్షలు జమ అవుతున్నాయని కార్మికులు పేర్కొంటున్నారు. పద్మ, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకురాలు, యాదాద్రిభువనగిరి సిరిపురం సహకార సంఘంలో అక్రమాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదుపై విచారణ జరుపుతాం అని అధికారులు తెలిపారు.

# రూ.లక్షకు పైగా లడ్డూ వేలం



కోదాడ పట్టణం : కోదాడ పట్టణంలోని క్యాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 251కిలోల లడ్డూను వేలం వేయగా తమ్మర బండపాలెం గ్రామానికి చెందిన ఎం.జ్యోతి లక్షా 12వేల 116లకు వేలం పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యు లు, ప్రజలు పాల్గొన్నారు.

# రుణాలకు రైతులు వరుస కట్టే వ్యవస్థ పోవాలి

## వ్యవసాయాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు

### రాష్ట్ర మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ : పెట్టుబడుల కోసం అన్నదాతలు బ్యాంకుల ముందు వరుస కట్టే వ్యవస్థ పోవాలి.. బ్యాంకుల అధికారులే అప్పులిస్తామంటూ రైతుల ఇళ్ల ముందు వరుస కట్టే రోజులు రావాలి. రైతే రాజు అన్న నినాదం సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పోచారం నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి, తిమ్మాజిపేట మండలం అవంచలో ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితిల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి సదస్సుల్లో పాల్గొన్న మంత్రి పోచారం మాట్లాడారు. వ్యవసాయాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. అసంఘటితంగా ఉన్న రైతులను సంఘటితం చేసేందుకు రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులంతా ఒకచోట కూర్చొని సాగుపై చర్చించేందుకు క్లస్టరుకొక రైతు సమావేశ మందిరాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,630 రైతు సమావేశ మందిరాలను నిర్మించేందుకు రూ.400 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అన్నదాతలు సాధించిన ఉత్పత్తులకు ధరలను నిర్ణయించే అధికారం కల్పించేందుకు, రైతులంతా ఒకే విధమైన పంటలు సాగు చేయకుండా ఉండేందుకు, పెట్టుబడులను తగ్గించి.. ఉత్పత్తులను పెంచేందుకు, గిట్టుబాటు ధర వచ్చేందుకు సమన్వయ సమితిలు ఎంతగానో ఉపయోగపడుతాయని మంత్రి పేర్కొన్నారు. ఎకరాకు రూ.4 వేల చొప్పున ప్రతి పంటకు పెట్టుబడి రాయితీ డబ్బులను ప్రభుత్వం వచ్చే ఏడాది నుంచి రైతు ఖాతాలో జమచేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అరవై సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జనాభాలో 70 శాతం మంది ఉన్న రైతులు నిరాదరణకు గురయ్యారని, వారి అభివృద్ధి కోసం ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపనులను ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వారు చేయరు తమ ప్రభుత్వం చేస్తే జీర్ణించుకోరా అని మండిపడ్డారు.

అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలవడానికే రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తున్నామని, మద్దతు ధరను నిర్ణయించే అధికారం రైతు సమన్వయ సమితులదేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లిలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం రైతులకు రైతు సమన్వయ సమితులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సమన్వయ సమితుల్లో గ్రామ స్థాయిలో 15 మంది సభ్యులు, మండల, జిల్లా స్థాయిలో 24 మంది సభ్యుల చొప్పున నియమించనున్నామని వివరించారు. ఒక్కో క్లస్టర్‌కు ఒక రైతు సమావేశ మందిరాన్ని నిర్మించేందుకు సుమారుగా రూ.15లక్షల చొప్పున నిధులను మంజూరు చేయనున్నామని, వీటిలోనే రైతులు సమావేశాన్ని నిర్వహించుకొని పంటల సాగుపై చర్చించుకోవాలన్నారు. మద్దతు ధరలేనప్పుడు రాష్ట్ర రైతు సమన్వయ సమితుల సూచనల మేరకు పంటలను కొనుగోలుచేసే అధికారం గ్రామ సమితులకు ఉంటుందన్నారు. ఈ కమిటీల్లో అధికారులూ సభ్యులుగా ఉంటారని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు రాయితీపై బిందు, తుంపర పరికరాలను అందజేయడానికి భారీగా నిధులు కేటాయించామని అన్నారు.

వ్యవసాయ శాఖకు నాబార్డు రూ. 1000 కోట్లను కేటాయిస్తే కేవలం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకే రూ.125 కోట్లు కేటాయించామని మంత్రి వెల్లడించారు. బిందు, తుంపర పరికరాల కోసం దరఖాస్తు చేసుకొన్న ప్రతిరైతుకు మంజూరుచేసేలా చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు.

రాష్ట్రంలో సెప్టెంబరు 15వ తేదీ నుంచి డిసెంబరు 15 వరకు భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతుందని, రైతులు, సమన్వయ సంఘాల సభ్యులు అధికారులకు సహకరించాలని సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతుల కష్టాలను దూరం చేయడానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. రైతులకు పనిముట్లు, యంత్రాల పంపిణీ, పంట రాయితీ, రుణమాఫీతోపాటు వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.4 వేలను రెండు పంటలకు తెరాస ప్రభుత్వం అందించనుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, ఉద్యాన శాఖ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి బైరెడ్డి సింగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# మార్చేద్దాం జీవగడియారం!



మనకు సమయానికి కడుపులో ఆకలి రగులుతుంది. రాత్రి పడుకునే వేళకు నిద్ర ముంచుకొస్తుంది. ఎవరూ లేపకపోయినా ఉదయాన్నే ఠంచనుగా మెలకువ వచ్చేస్తుంది. ఇలాంటి పనులన్నీ ఒక క్రమపద్ధతిలో జరిగేలా చూసేది మన మెదడులోని జీవగడియారం (సర్కేడియన్ రిథమ్). ఇది సక్రమంగా పనిచేసినంతవరకూ అన్ని జీవక్రియలు సజావుగా సాగిపోతుంటాయి. అస్తవ్యస్తమైతే అన్నీ మారిపోతాయి. తరచుగా పనివేళలు మారిపోయే షిఫ్ట్ ఉద్యోగులు, వేర్వేరు టైమ్‌జోన్లలో ప్రయాణాలు చేసేవారికి జీవగడియారం అస్తవ్యస్తమయ్యే ముప్పు ఎక్కువ. ఫలితంగా నిద్రలేమి, వూబకాయం వంటి పలు సమస్యలు బయలుదేరతాయి. సాధారణంగా శరీరానికి వెలుతురు తగిలేలా చూసుకోవటం, అవసరమైతే మెలటోనిన్ మాత్రలు వేసుకోవటం ద్వారా జీవగడియారం కుదురుకుంటుంది. అయితే ఇవి ఉప జీవగడియారాల మాదిరిగా పనిచేసే కణాల్లోని కొన్ని అణువులపై నేరుగా ప్రభావం చూపవు. ఇలాంటి ఇబ్బందిని తగ్గించుకోవటానికి భోజనం వేళలను మార్చుకోవటం కూడా తోడ్పడుతుందని ఇంగ్లాండులోని సర్రే విశ్వవిద్యాలయ పరిశోధకులు చెబుతున్నారు. మనం తిన్న ఆహారం జీర్ణమయ్యే వేగం రోజంతా ఒకేలా ఉండదు. ఉదాహరణకు.. రాత్రిపూట భోజనం చేసినప్పుడు రక్తంలో గ్లూకోజు స్థాయులు చాలా పెరిగిపోతాయి. పైగా చాలాసేపు అదే స్థాయిలో ఉంటాయి. అయితే ఇది వ్యతిరేక దిశలోనూ పనిచేస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అంటే భోజనం వేళలను మారిస్తే రక్తంలో గ్లూకోజు స్థాయులను నియంత్రించటానికి సంబంధించిన జీవగడియారం పనితీరూ మారిపోతుందన్నమాట. భోజన వేళలను ఎంత ముందుకు, వెనక్కి జరిపితే గడియారం కూడా అంత మేరకు కుదురుకోవటం గమనార్హం.

# అంతులేని అలసట



పని ఎక్కువె%నప్పుడో, నిద్ర సరిగా పోనప్పుడో అలసిపోవటం మామూలే. కానీ ఇలాంటి కారణాలేవీ లేకుండా అదేపనిగా.. రోజూ అలసట ముంచుకొస్తుంటే మాత్రం తప్పకుండా అనుమానించాల్సిందే. థె%రాయిడ్ పనితీరు అస్తవ్యస్తం కావటం కూడా తీవ్రమైన అలసటకు దారితీయొచ్చు. సీతాకోకచిలుక ఆకారంలో గొంతుకు పట్టుకొని ఉండే థె%రాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేసే హార్మోన్లు మనకు ఎంతగానో తోడ్పడతాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతను, గుండె వేగాన్ని నియంత్రించటం దగ్గర్నుంచి తిన్న ఆహారాన్ని శక్తిగా మార్చే జీవక్రియలో పాలు పంచుకోవటం వరకూ పలురకాల పనులకు దోహదం చేస్తాయి. అందువల్ల థె%రాయిడ్ పనితీరు అస్తవ్యస్తమైతే అవయవాలకు తగినంత శక్తి అందక చతికిల పడిపోతాయి. దీంతో పెద్ద పెద్ద పనులు అటుంచి.. రోజువారీ పనులు చేసుకోవటమే కష్టంగా మారిపోతుంది. థె%రాయిడ్ సమస్యలు మధ్యవయసు మహిళల్లో ఎక్కువ. చాలావరకు మన రోగనిరోధకశక్తి పొరపాటున థె%రాయిడ్ మీదే దాడి చేయటం వల్ల ఇలాంటి సమస్యలు ముంచుకొస్తాయి. దీంతో థె%రాయిడ్ గ్రంథి నుంచి హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోవచ్చు (హైపోథె%రాయిడిజమ్). దీంతో తీవ్రమైన అలసటతో పాటు బరువు పెరగటం, జుట్టు వూడటం వంటివీ మొదలవుతాయి. ఇక థె%రాయిడ్ గ్రంథి చురుకుగా పనిచేస్తే హార్మోన్ల ఉత్పత్తి అవసరమైన దాని కన్నా ఎక్కువవుతుంది (హైపర్ థె%రాయిడిజమ్). ఇది గుండె దడ, ఆందోళన మాత్రమే కాదు నిస్సత్తువకూ దోహదం చేయొచ్చు. దీంతో ఏ పని చేయాలన్నా ఒంట్లో శక్తి లేదనే అనిపిస్తుంటుంది. సమస్యలు తీవ్రమైతే ఇంట్లో రోజువారీ పనులు చేసుకోవటమూ ఇబ్బందిగా పరిణమిస్తుంది. ఇలాంటి అలసట నిద్ర పోయినా కూడా తొలగకపోవటం గమనార్హం. అందువల్ల వారం దాటినా అలసట, నిస్సత్తువ విడవకపోయినా.. రోజువారీ పనులు కూడా చేసుకోలేనంతగా బలహీనత ఆవరిస్తున్నా తాత్సారం చేయకుండా ఒకసారి డాక్టర్‌ను సంప్రదించటం మంచిది. ఒకవేళ థె%రాయిడ్ సమస్యలున్నట్టు తేలితే.. తగు చికిత్సలతో మరింత ముదరకుండా చూసుకోవచ్చు. అలసటనూ దూరం చేసుకోవచ్చు.

# మొక్కజొన్నతో మరింత ఆరోగ్యం




వర్షాకాలంలో చలిచలిగా ఉన్నపుడు వేడివేడి మొక్కజొన్న కంకితో ఎంత ఉల్లాసంగా తినేస్తామో.. అలాంటి మొక్కజొన్న గింజలు తినటం ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తుంది. దీనిని సాధార ణంగా జొన్నలని కూడా అంటారు. ఈ మొక్కజొన్న గింజలను వివిధ రకాలుగా వండుతారు. కండెలుగా వున్నప్పుడే వాటిని తీపివిగా తినేయ వచ్చు. లేదా వాటికి మసాలాలు, కారాలు కూడా తగిలించి తింటారు. గ్రేవీలో వేసి ఫ్రైడ్‌రె%స్‌తో కలిపి తినవచ్చు. లేదా ఉల్లిపాయ, పచ్చి మిర్చీ వంటి వాటితో కూడా చేర్చి సాయంకాలం వేళ మంచి చిరుతిండిగా తినేయవచ్చు. మొక్కజొన్న కండెలను సాధారణంగా మనం నిప్పులపై వేడిచేసి బాగా కాలిన తర్వాత తింటాం. లేదా కాల్చిన మొక్కజొన్న కండెలకు వివిధ కారాలు, ఉప్పులు రాసికూడా తినేస్తాం. మొక్కజొన్న తినటం రుచే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

**మొక్కజొన్న కండెలలోని ఆరోగ్య ప్రయోజనాలు:**

జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మొక్కజొన్నలో పీచు పుష్కలంగా ఉంటుంది. అది జీర్ణక్రియకు బాగా పనిచేస్తుంది.ఆహారంలో పీచు వుంటే అది మలబద్ధకం, మొలలు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. పేగు కేన్సర్ అరికడుతుంది.తమొక్కజొన్నలో కావలసినన్ని లవణాలు లేదా మినరల్స్ వుంటాయి. పసుపురంగులో వుండే ఈ చిన్న గింజలలో మినరల్స్ అధికం. మెగ్నీషియం, ఐరన్, కాపర్, ఫాస్పరస్ వంటివి కూడా వీటిలో వుండి ఎముకలు గట్టిపడేలా చేస్తాయి. మీ ఎముకల విరుగుట అరికట్టటమేకాక, మీరు పెద్దవారయ్యే కొద్ది కిడ్నీలను కూడా ఆరోగ్యంగా వుంచుతాయి. చర్మ సంరక్షణ-మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు వుంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా వుంచి ఎప్పటికి చిన్నవారుగా కనపడేలా చేస్తాయి. మొక్కజొన్న గింజలు తినటమే కాక, ఈ విత్తనాల నూనె కనుక చర్మానికి రాస్తే, దీనిలో వుండే లినోలె యాసిడ్ చర్మమంటలను, లేదా ర్యాష్‌లను కూడా తగ్గిస్తుంది. రక్తహీనతను అరికడతాయి. రక్తహీనత అంటే మీలోని ఎర్ర రక్తకణాల సంఖ్య ఐరన్ లేకపోవటం వలన గణనీయంగా పడిపోతుంది. మరి మీరు తినే స్వీట్ మొక్కజొన్న విటమిన్ మరియు ఫోలిక్ యాసిడ్‌లు కలిగి మీలో రక్తహీనత లేకుండా చేస్తుంది. కొల్లెస్టరాల్ నివారణ చేస్తాయి. శరీరంలో లివర్ కొలెస్టరాల్‌ను తయారు చేస్తుంది. రెండు రకాల కొలెస్టరాల్ తయారవుతుంది. అవి హెచ్‌డిఎల్ మరియు చెడు కొలెస్టరాల్ అయిన ఎల్‌డిఎల్. నేటి రోజులలో కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు చెడు కొలెస్టరాల్‌ని పెంచి గుండెను బలహీనం చేసి గుండె సంబంధిత వ్యాధులు కలిగిస్తున్నాయి. తీపి మొక్కజొన్నలో ఉండే విటమిన్ సి, కేరోటియాయిడ్లు మరియు మయో ప్లేవినాయిడ్లు మీ గుండెను చెడు కొలెస్టరాల్ నుండి కాపాడుతాయి. శరీరంలో రక్తప్రసరణ అధికం చేస్తాయి. తగర్భవతులకు ఈ ఆహారం ప్రధానం-గర్భవతి మహిళలు తమ ఆహారంలో మొక్కజొన్న తప్పక కలిగి ఉండాలి. దీనిలో వుండే ఫోలిక్ యాసిడ్ గర్భవతి మహిళలకు మంచి ప్రయోజనం చేకూరుస్తుంది. కాళ్ళు చేతులు, వారికి వాపురాకుండా చేస్తాయి. ఫోలిక్ యాసిడ్ తగ్గితే అది బేబీ బరువును తక్కువ చేస్తుంది. కనుక మొక్కజొన్న తింటే, తల్లికి, బిడ్డకు కూడా ప్రయోజనమే.కనుక మీ ఆహారంలో తగినంత మొక్కజొన్న ఆహారం చేర్చి తినండి. దానివలన వచ్చే వివిధ ఆరోగ్య ప్రయోజనాలను పొందండి. వివిధ రోగాలను తగ్గించుకోండి. ఆరోగ్యంగా ఉండండి.

# చిన్నారుల్లో చెవుడుకు కారణాలు



కొందరిలో పుట్టుకతోనే, తల్లి గర్భంలో ఉన్నప్పుడు వాడిన మందులు, ఇన్‌ఫెక్షన్లు, పిండం అభివృఎద్ధి చెందడంలో మార్పులు రావడం లాంటి కారణాల వల్ల లోపాలతో పుట్టవచ్చు. రుబెల్లా, టాక్సోప్లాస్మోసిస్, సైటోమెగాలో వైరస్, సిఫిలిస్ (తల్లిదండ్రుల ద్వారా సంక్రమించే వ్యాధి), హెర్పిస్ సింప్లెక్స్, గవదబిళ్లలు, తట్టు, మెదడువాపు లాంటి ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు చిన్నారుల్లో చెవుడుకు కారణమవుతాయి. ఇంకా మరికొన్ని కారణాలు తెలుసుకుందామా..

- స్ట్రెప్టోమైసిన్, ఫ్రూసిమైడ్, జెంటామైసిన్ లాంటి మందులు,
- రేడియేషన్, అల్ట్రాసౌండ్ లాంటి పరీక్షలు, ప్రసవ సమయంలో హైపోక్సియా, హైపర్‌బిలిరూబినిమియా (తల్లిదండ్రుల రక్తం సరిపడని కారణంగా వచ్చే వ్యాధి), -అతితక్కువ బరువుతో (15 వందల గ్రాముల కన్నా తక్కువ) పుట్టడం,
- తల, మెడ, చెవి సరిగ్గా ఉండాల్సిన రీతిలో లేనప్పుడు,
- కుటుంబంలో ఎవరికె%నా చెవుడు ఉండటం ,
- డౌన్స్ సిండ్రోమ్, మార్‌ఫాన్స్ సిండ్రోమ్, గోల్డెన్ హార్స్ సిండ్రోమ్, పియరీ రాబిన్స్ సిండ్రోమ్ లాంటి జన్యుసంబంధ వ్యాధులు చెవుడుకు కారణమవుతాయి.
- ఆస్టియోజెనిసిస్ ఇంపర్‌ఫెక్టా, ఆస్టియోస్క్లీరోసిస్ లాంటి ఎముకల వ్యాధి వల్ల చెవిలోని ఎముకల గొలుసులో కంపనాలు ఏర్పడవు. దానివల్ల శబ్దం లోపలి చెవికి చేరదు.
- సెక్రిటరీ డైటిస్ మీడియా వల్ల మధ్యచెవిలో నీరు లేదా జిగురు లాంటి పదార్థం చేరుతుంది. శబ్ద ప్రకంపనాలు లోపలి చెవికి అందక సరిగ్గా వినపడదు.
- వెలుపలి చెవి లేదా మధ్యచెవిలో గానీ ఇన్‌ఫెక్షన్ వల్ల చీము చేరి రంధం ఏర్పడుతుంది. తద్వారా వినికిడి శక్తి దెబ్బతింటుంది.
- చెవికి దెబ్బలు తగిలినప్పుడు సాధారణంగా కర్ణభేరి పగిలిపోవడమో, ఎముకల గొలుసు అస్తవ్యస్తం కావడమో జరుగుతుంది. తల ఎముకలు చిట్లిపోవచ్చు. ఇలాంటప్పుడు వినికిడి పోతుంది.
- గింజలు, పూసలు, పుల్లల లాంటివి పిల్లలు తెలియక చెవిలో పెట్టుకుంటుంటారు. దీనివల్ల కూడా వినికిడి పోయే ప్రమాదం ఉంది.

పరిష్కారాలు:

వెలుపలి చెవి పూర్తిగా లేని పిల్లల్లో మధ్యచెవి, లోపలి చెవి సరిగ్గా పనిచేస్తుందో లేదో ముందు పరిశీలిస్తారు. అవి బాగానే ఉంటే ప్లాస్టిక్ సర్జన్, ఇఎన్‌టి సర్జన్ కలిసి బయటిచెవిని, చెవినాళాన్ని కృఎత్రిమ పదార్థాలతో గానీ, శరీరంలోని ఇతర పదార్థాలతో గానీ రూపొందించి శబ్దం మధ్యచెవికి అందేవిధంగా చేస్తారు. తద్వారా వినగలుగుతారు. చెవిలో పెట్టుకునే గింజలు, పూసలు, పిన్నులు, దూది, స్పాంజి, పెన్సిల్ ముక్కలు, లేదా కీటకాలు చేరడం వల్ల వినికిడి తగ్గిపోతు ముందుగా కర్ణభేరికి అపాయం కలుగకుండా వాటిని బయటకు తీస్తారు. ఇలాంటప్పుడు ఏమాత్రం అజాక్షిగత్తగా ఉన్నా వినికిడి శక్తి మొత్తం పోవచ్చు. చెవిలో ఇన్‌ఫెక్షన్లు చేరినప్పుడు సకాలంలో మందులు వేయడం, డ్రెస్సింగ్ చేయడం జరగాలి.

కొన్నిసార్లు చెవిలో అదనంగా కండరాలు పెరుగుతాయి. వీటిని మైక్రోసర్జరీ ద్వారా తొలగిస్తే వినకిడి శక్తి వస్తుంది. ఆటోస్క్లీరోసిస్ లాంటి వ్యాధి వల్ల చెవిలోని ఎముకలు బిగుసుకుపోయినప్పుడు, చెవిలో రంధం పడినప్పుడు కూడా మైక్రోసర్జరీ అవసరం అవుతుంది. మధ్యచెవిలో నీరు చేరితే (సెక్షికిటరీ ఓటైటిస్ మీడియా) ఆ ద్రవాన్ని కర్ణభేరి ఆపరేషన్ ద్వారా బయటకు తీసేస్తారు. ఆపరేషన్ తరువాత మళ్లీ నీరు చేరే అవకాశం ఉంటుంది కాబట్టి కొంతకాలం వరకు కర్ణభేరిలో ఒకరకమైన బటన్‌ను ఉంచుతారు.

దీనివల్ల మధ్యచెవిలో తయారయ్యే ద్రవం బయటకు వెళ్లిపోతుంది. దీన్ని మెరింగాటమీ, గ్రొమెట్ ఆపరేషన్ అంటారు. కొన్నిసార్లు ఈ సర్జరీ చేసినా చెవిలో ద్రవం తగ్గకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆ కారణాన్ని పరీక్షించి తదనుగుణమైన చికిత్స అందించాలి.

మధ్యచెవిలో ద్రవం ఏర్పడటానికి యూస్టేషియన్ నాళానికి సంబంధించిన వ్యాధులు, ఎడినాయిడ్స్, ముక్కు వెనకాల ఉండే టాన్సిల్స్ లాంటి కండరాలు, సైనసైటిస్, టాన్సిల్స్,క్లఫ్ పాలెట్ మొదలైనవి ముఖ్యమైన కారణాలు. వీటన్నింటినీ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# కర్లింగ్ హెయిర్ సాఫ్ట్ గా...



కర్లి హెయిర్(రింగుల జుట్టు)ఎల్లప్పుడూ ట్రెండీగా ఫాషన్‌గా కనబడుతుంది. మీకు తక్కువ జుట్టు ఉన్నట్లైతే లేదా మీ జుట్టు లిప్ ఉంటే, వాటిని కర్ల్ చేయడానికి కొంత వాల్యూమ్‌ను జోడించాల్సిన అవసరం ఉంది. మీ రింగుల జుట్టుకు సరైన జాగ్రత ఇస్తే కానీ, ఈ రింగు జుట్టు ఆకర్షనీయంగా ఉంటుంది. కర్లింగ్ హెయిర్‌కు సాధారణంగా హీట్ ట్రీట్మెంట్, డ్రైయర్స్ రోలర్స్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు రాలడం లేదా జుట్టు ఎండిపోవడానికి లేదా పొడిబారడానికి దారి తీస్తుంది. రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొడి పొడిగా ఉంటుంది. అదే విధంగా సాధారణ జుట్టుకంటే రింగుల జుట్టు వాతావరణ పరిస్థితులకు వెంటనే ప్రభావితం అవుతుంది. కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. కర్లింగ్ హెయిర్‌కు కెమికల్స్‌లో క్వాలీటీ హెయిర్ ప్రొడక్ట్స్ ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు హాని కలిగించే ప్రభావం ఎక్కువ. కఠినమైన రసాయనాలు వేడి చుండ్రుకు, జుట్టు చికాకు ఇతర చర్మ సమస్యలకు కారణమవుతుంది. అందుకోసం ఇక్కడ మీ కర్లింగ్ హెయిర్ మృదువెన మెరిసి ఉంచేందుకు మీ కోసం కొన్ని సులభంగా చిట్కాలు అందిస్తున్నాం. పరిశీలించండి...

**షాంపుతో షవర్ బాత్:**

షాంపుతో వారానికోసారైనా తప్పకుండా తల స్నానం చేయాలి. దానివల్ల జిడ్డులేకుండా ఉంటుంది. మాయిశ్చరైజింగ్ షాంపు అయితే జుట్టుని పొడిగా ఉంచడానికి తోడ్పడుతుంది.

వారంలో వీలయినన్ని సార్లు షాంపుతో తలస్నానం చేసినా జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా కనిపిస్తుంది. షాంపూ వాడని రోజుల్లో జుట్టుని వేడినీటితో కడగాలి. దీనివల్ల పోషణ ఇచ్చే సహజనూనె పదార్థాలు కోల్పోకుండా జట్టు ఆరోగ్యంగా కనిపిస్తుంది.

**కేశాలు తేమగా ఉన్నప్పుడు హెయిర్ స్టైల్:**

తలస్నానం తర్వాత, తలలోని నీటిని మొత్తాన్ని పిండేయాలి. జుట్టు తడిగా ఉన్నప్పుడే మీకు కావల్సిన హెయిర్ స్టైల్‌ను (మీకు నచ్చిన విధంగా దువ్వుకొని)తర్వాత జుట్టు ఆరనివ్వాలి. ఇది దీర్ఘకాలం అందంగా కర్లింగ్ హెయిర్ మృదువుగా ఉండటానికి జుట్టుకు సహాయం చేస్తుంది.

**క్వాలిటీ ప్రొడక్ట్స ఉపయోగించడం:**

నాణ్యతలేని ఉత్పత్తులు, కఠిన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులు కర్లింగ్ హెయిర్, తలమాడు మీద ఎక్కువ ప్రభావం చూపెడుతుంది. బలమైన రసాయనాలు దీర్ఘకాలం పాటు ఉపయోగించడం వల్ల అది మీ జుట్టుకు చాలా ప్రమాధకరంగా మారుతుంది. మరి మీ రింగుల జుట్టును మృదువుగా మరియు మెరిసేలా ఉంచుకోవాలంటే, మీ కేశాలకు నప్పే, మంచి క్వాలిటి ఉన్న హెయిర్ ప్రొడక్ట్స్‌ను మాత్రమే ఉపయోగించాలి.

**ఆపిల్ సైడర్ వెనిగర్:**

ఆపిల్ సైడర్ వెనిగర్ తలలో చర్మంపైపొర మూసివేయుండా ఉంచడానికి కర్లింగ్ హెయిర్ ను మృఎదువుగా ఉంచడానికి సహాయపడుతుంది . గోరువెచ్చని నీటిలో ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్ ను వేసి, తలస్నానం చేసిన తర్వాత చివరగా ఈ నీటిని తలమీద పోసుకోవాలి. ఇది మీ కేశాలను తడుపుతూ మీ కేశాలకు కండీషనర్ గా పనిచేస్తాయి.


బేకింగ్ సోడా:

బేకింగ్ సోడాలో ఆల్కలీన్ ఉంటుంది. ఇది మీ చర్మం పైపొరను పెంచడానికి మీ కర్లింగ్ హెయిర్ మృఎదువుగా సాఫ్ట్‌గా చేయడానికి సహాయపడుతుంది . కాబట్టి ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను, మూడు చెంచా కర్లీ ఫ్రెండ్లీ కండీషనర్‌లో వేసి తలకు అప్లై చేయాలి. గోరు వెచ్చని నీటితో తలమీద పోసుకోవాలి.

ఎయిర్ డ్రై కర్ల్స్: మీ కేశాలను సహజంగా తడి ఆరబెట్టుకోవాలి. ఒక వేళ మీరు ఆతురుతలో ఉంటే, డ్రైయర్‌ను తక్కువ హీట్‌లో పెట్టి తడి ఆరుపుకోవచ్చు. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత వల్ల మీ కేశాలను పెళు సుగా లేదా కర్లింగ్ హెయిర్ రఫ్‌గా మారడం చేస్తుంది. కాబట్టి మీ హెయిర్‌కు అతి తక్కువ వేడి వర్తింపజేస్తే మీ కర్లి హెయిర్ మరింత తేమ కలిగి ఉంటుంది.

# చిత్రభాను

## ఒక్క పాటకి 32 కోట్ల బడ్జెట్టా..!?




ఈ చిత్రంలో రజనీకాంత్ ఐదు గెటప్స్‌లో కనిపిస్తారని ఓ టాక్. వాటిలో రోబో ఒకటి. దీనికోసం రజనీ ఫేస్ మాస్కులు తయారు చేశారు. అదంత ఈజీ కాదు. ఏవేవో పదార్థాలు రజనీ ఫేస్‌కి అప్లై చేసి, అది ఎండిన తర్వాత తీస్తే, వచ్చేదే మాస్క్. దీనికోసం రజనీ నాలుగైదు గంటలు కేటాయించాల్సి వచ్చింది. ఈ సూపర్ స్టార్ వయసు దాదాపు 65. ఈ ఏజ్‌లో అన్నేసి గంటలు కదలకుండా కూర్చోవడం అంటే చిన్న విషయం కాదు. 'లార్డ్ ఆఫ్ ద రింగ్స్', 'ఐరన్ మాన్', 'లైఫ్ ఆఫ్ పై' తదితర హిట్ సిన్మాలకు పని చేసిన హాలీవుడ్ మేకప్ ఆర్టిస్ట్ వాన్స్ హార్ట్‌వెల్ రజనీ- అక్షయ్‌ల స్పెషల్ గెటప్స్‌కి మేకప్ చేశారు. రజనీ ఇంత శ్రమపడ్డారు కదా? ఆయన ఎంత పారితోషికం తీసుకుని ఉంటారు.. అనుకుంటు న్నారా? సినిమా సాధించే లాభాల్లో షేర్ ఇస్తారట. ఆ లెక్క రిలీజ్ తర్వాత తెలుస్తుంది. అది కనీసం కొన్ని పదుల కోట్లలోనే ఉంటుందన్నది చెప్పక్కరలేదు కదా... ఇక విలన్ గా కనిపించనున్న అక్షయ్ కుమార్ మెకప్ కూడా చాలా ఖరీదైనదేనట. సినిమాలో పక్షులని ఇష్టపడతాడట ఈ విలన్ అందుకే పక్షులు పలు రకాలు కదా. ఈ పక్షి ప్రేమికుడి గెటప్‌ని కూడా పలు రకాల పక్షులను తలపించే రీతిలో ప్లాన్ చేశారట. ఉదాహరణకు కనుబొమలు ఓ పక్షిలా, చేతి గోళ్లు మరో పక్షిలా, జుత్తు ఓ పక్షిని పోలినట్లుగా, మీసాలు మరో పక్షిలా... ఇలా అక్షయ్ గెటప్‌ని మౌల్డ్ చేశారు. అక్షయ్ మేకప్‌కి నాలుగైదు గంటలు పట్టేదట. ఒక్కసారి మేకప్ వేశాక 'నో సాలిడ్ ఫుడ్'. 'ఓన్లీ లిక్విడ్స్'. జ్యూసులు, నీళ్లు, పాలు లాంటివి. అందుకే ఎక్కువ గంటలు షూటింగ్ చేసేవారు కాదని సమాచారం. ఇంతకీ అక్షయ్ పారితోషికం ఎంతో తెలుసా? రోజుకి 2 కోట్ల రూపాయలు తీసుకున్నారట. ఈ సినిమాకి ఆయన అక్షరాలా 50 కోట్లకు చెక్కు పుచ్చుకున్నారట. మామూలుగా హిందీలో హీరోగా నటించే సినిమాలకు అక్షయ్ 50 నుంచి 70 కోట్లు తీసుకుంటారని భోగట్టా.

## బాలయ్య 102వ మూవీలో కొత్త బ్యూటీ

'గౌతమీపుత్ర శాతకర్ణి' తో 100 సినిమాలు పూర్తి చేసి మంచి జోస్ మీద ఉన్న బాలకృష్ణ వరుస సినిమాలు చేస్తూ దూసుకెలుతున్నారు. ఆ సినిమా తర్వాత 101వ సినిమాగా పూరితో 'పైసా వసూల్' చేసిన బాలయ్య..... 102వ చిత్ర ప్రముఖ తమిళ దర్శకుడు కె.ఎస్.రవికుమార్ తో చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షుటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. కొన్ని ముఖ్యమైన





సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం ముగ్గురు హీరోయిన్లు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే నయనతార ఎంపికవ్వగా, తాజాగా 'నటాషా దోషి' అనే మరో బ్యూటీని ఎంపిక చేశారు. బాలయ్య 102లో సెకండ్ హీరోయిన్‌గా 'నటాషా దోషి' ఎంపిక చేసినట్లు చిత్ర యూనిట్ అఫీషియల్ గా ప్రకటించింది. కథానాయికగా నటాషా దోషికి మలయాళంలో మంచి గుర్తింపు ఉది. నటాషా దోషి మళయాలంలో చాలా సినిమాలు చేసింది. 'హైడ్ అండ్ సీక్' .. 'మాంత్రికన్' .. 'నయన' .. 'కాల్ మీ ' .. 'ఫర్ సెల్' వంటి సినిమాలు ఆమెకి మంచి పేరు తెచ్చాయి. బాలకృష్ణ సినిమాతోనే ఆమె తెలుగు తెరకి పరిచయమవుతోంది. త్వరలోనే ఆమె ఈ సినిమా షుటింగులో జాయిన్ కానుంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న షుటింగులో బాలయ్యతో పాటు నయనతార కూడా పాల్గొంటోంది. మలయాళ భాషల్లో బిజీగా వున్న నయనతార, ఈ సినిమా కోసం పారితోషికంగా భారీ మొత్తమే తీసుకుందనే టాక్ వినిస్తోంది.

## 'జై లవ కుశ' ఆడియో సాంగ్స్ వచ్చేసాయ్...

## 4 పాటలు అదిరాయ్!

వరుస విజయాలతో దూసుకుపోతోన్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరో గా , సోదరుడు కళ్యాణ్ రామ్ నిర్మాణం లో ఎన్టీఆర్ ఆర్ట్స్








పతాకం పై భారీ స్థాయి లో రూపొందుతోన్న చిత్రం 'జై లవ కుశ' . యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్రిపాత్రాభినయం చేస్తోన్న ఈ చిత్రానికి ఇప్పటికే మార్కెట్ లో విశేషమైన ఆకర్షణ ఉన్న సంగతి తెలిసినదే. ఈ చిత్రం ఆడియో నేడు(సెప్టెంబర్ 3) డైరెక్ట్ గా మార్కెట్ లో కి విడుదల చేశారు. మొత్తం 4 పాటలు ఉన్నాయి.

దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన సంగీతానకి మంచి స్పందన వస్తోంది. ఆడియో సూపర్ హిట్ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత భారీ స్థాయి లో ఆడియో ఫంక్షన్ ను ప్లాన్ చేసినప్పటికీ, భారీ వర్ష సూచన తో పాటు, వినాయక నిమ్మజ్జనం లో పోలీస్ శాఖ నిమగ్నమై ఉండటం తో, అభిమానుల భద్రత కి ప్రాధాన్యం ఇస్తూ, డైరెక్ట్ గా మార్కెట్ లో కి విడుదల చేయాలనే నిర?యం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. నిర్మాత కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, " సోదరుడు ఎన్టీఆర్ తో , ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకం పై "జై లవ కుశ" చిత్రాన్ని నిర్మించటం ఎంతో ఆనందం గా ఉంది. ఈ చిత్రాన్ని భారీ స్థాయి లో, అత్యుత్తమ సాంకేతిక విలువలతోనిర్మించాం. అభిమానుల భద్రత కి ప్రాధాన్యం ఇస్తూ , ఆడియో ని డైరెక్ట్ గా మార్కెట్ లో కి విడుదల చేస్తున్నాం. కానీ ట్రైలర్ ను మాత్రం అభిమానుల నడుమ సెప్టెంబర్ 10 న హైదరాబాద్ లో విడుదల చేస్తాం " అని అన్నారు.




## సమంత రాఖీ కడతానని బెదిరించింది: నాగ చైతన్య

అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య-సమంత మరో నెల రోజుల్లో భార్యాభర్తలు కాబోతున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 6న గోవాలో వీరి వివాహం జరుగబోతోంది. ప్రస్తుతం నాగ చైతన్య తన తాజా మూవీ 'యుద్ధం శరణం' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. సెప్టెంబర్ 8న 'యుద్ధం శరణం' విడుదల కాబోతోంది. ఈ సినిమా రిలీజ్ తర్వాత చైతు పెళ్లికి సంబంధించి వ్యవహారాల్లో మునిగిపోనున్నాడు. సినిమా ప్రమోషన్లో భాగంగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చైతూ సమంత గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. 'యుద్ధం శరణం' సినిమాలో మాదిరి రియల్ లైఫ్ లో అంత పెద్ద యుద్ధాలేమీ చేయలేదని..... అయితే స్కూలుకు వెళ్లే రోజుల్లో అమ్మతో, ప్రేమలో ఉన్న సమయంలో సమంతతో చిన్న చిన్న యుద్ధాలు చేయాల్సి వచ్చిందన్నారు. మేము ప్రేమలో ఉన్న సమయంలో.... మన ప్రేమ విషయం మీ ఇంట్లో చెప్పలేదంటే నేను నీకు రాఖీ కట్టేయాల్సి వస్తుందని సమంత తనను బెదిరించేదని చైతు తెలిపారు. ప్రస్తుతం తమ మధ్య ఎలాంటి యుద్ధాల్లేవని, ఇద్దరి మధ్య ప్రతి విషయంలో మంచి అండర్ స్టాండింగ్ ఉంటుందని, అదే తమ మధ్య రిలేషన్ ను ఇంత దూరం తీసుకొచ్చిందని చైతు తెలిపారు.ల యుద్ధం శరణంలో చైతు, లావణ్య త్రిపాఠి హీరో హీరోయిన్లు. శ్రీకాంత్, రావు రమేష్, మురళి శర్మ, రేవతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సమర్పణ: సాయి శివాని, లైన్ ప్రొడ్యూసర్: కార్తికేయ, కథ: డేవిడ్ ఆర్.నాథన్, మాటలు: అబ్బూరి రవి, స్క్రీన్ ప్లే: డేవిడ్ ఆర్.నాథన్ - అబ్బూరి రవి, కళ: రామక ృష?, సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి, సంగీతం: వివేక్ సాగర్, నిర్మాణం: వారాహి చాలనచిత్రం, నిర్మాత: రజని కొర్రపాటి, దర్శకత్వం: క ృష? ఆర్.వి.మారిముత్తు.

## బాహుబలి రికార్డు మటాష్..


దర్శకధీరుడు.. జక్కన్న రాజమౌళికి.. తమిళ స్టార్ అజిత్ ఝలక్ ఇచ్చాడు. ఆ వుడ్ ఈ వుడ్ అని తేడా లేకుండా.. అన్ని వుడ్ లనూ క్లీన్ స్వీప్ చేసిన బాహుబలి సినిమాను మించి కలెక్షన్లు సాధించాడు. రీసెంట్ గా విడుదలైన మోస్ట్ స్టైలిష్ ఎంటర్ టైనర్ వివేగం సినిమాతో.. తన స్టామినా ప్రూవ్ చేసుకున్నాడు... అజిత్. చెన్నైలో బాహుబలి ది బిగినింగ్ స ృష్టించిన రికార్డులను అవలీలగా చెరిపేస్తూ.. అదుతేమైన రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. వివేగం సినిమా గత నెల 24న ప్రపంచవ్యాప్తంగా 3 వేల థియేటర్లలో విడుదలైంది. మిశ్రమ రివ్యూలతో సినిమా తేడా కొట్టిందన్న ప్రచారం జరిగింది. కానీ.. ఆ ప్రచారం కొంత కాలమే వినిపించింది. రోజులు గడుస్తున్నాకొద్దీ.. వివేగం మ్యాజిక్ పెరుగుతోంది.

మొదటిరోజే 33 కోట్ల 8 లక్షల రూపాయల వసూళ్లు సాధించిన వివేగం.. అజిత్ కు తమిళ మాస్ జనాల్లో ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందన్నదీ మరోసారి నిరూపించింది.

మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా కలిపి 33 కోట్ల రూపాయల వసూళ్లు సాధించిన వివేగం.. రెండో వారం కూడా.. అదే మ్యాజిక్ ను రిపీట్ చేసింది. కేవలం చెన్నైలోనే.. రెండో వారం మొత్తం కలిపి.. ఏకంగా 8 కోట్ల రూపాయల మొత్తాన్ని కొల్లగొట్టింది. సినిమాపై అభిమానుల ఆదరణ ఏ మాత్రం తగ్గలేని ఈ వసూళ్లతో స్పష్టంగా తెలిసిపోతోంది. క్రేజ్ ఇలాగే కొనసాగితే.. అంచనాలకు మించి.. వసూళ్లు జరిగే అవకాశం ఉందని ట్రేడ్ అనలిస్టులు చెబుతున్నారు.


జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత.. విడుదలైన సినిమాలు.. వంద కోట్ల వసూళ్లు సాధించడం కష్టంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో కూడా.. వివేగం సినిమా.. వంద కోట్ల రూపాయలు కొల్లగొట్టి.. అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ తో సినిమా ప్రదర్శన భారంగా మారుతున్న పరిస్థితుల్లో కూడా.. ఇంత మొత్తం వసూలు కావడం వండర్ అని.. అందరితో అనిపిస్తోంది.



# సాంప్రదాయాలకు పెద్దపీట

**ఘనంగా చవితి సంబరాలు .. సాంప్రదాయబద్ధంగా పూజలు**
**5 వేల మందికి అన్నసమారాధన చేసిన .. డా. సత్యవతి విష్ణుమూర్తి**


నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులతో డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి

అనకాపల్లి: పాశ్చాత్య పోకడాలకు పోతున్న నేటి తరంలో భారతీయ సాంస్కృతి సాంప్రదాయా లకు పెద్దపీట వేస్తు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్యాక్రమాలు నిర్వహి స్తూ అందరి మన్ననలు అందుకోవడంలో డాక్టర్ కాంగ్రేగుల సత్యవతి విష్ణుమూర్తి, దంపతులు ముందువరసలో ఉన్నా రు. నేటి తరానికి ఈ దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ తనదైన శైలితో ప్రత్యేకత ను చాటుకున్నారు. ఒకటనికాదు అన్ని ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా నిర్ణయించడం పరిపాటిగా మార్చారు. వినాయక చవితి ఉత్స వాలే అందుకు నిదర్శనం. నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ప్రముఖ సంగీత విద్యాంసులతో కచేరీలు నిర్వహించారు. నిత్యం సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం సుమారు 5 వేల మంధికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సన్నాయి వంటి పూరాతన వాయిద్యాల మద్య, అంగరంగవైభవంగా, వినాయక విగ్రహాన్ని, నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య వృత్తిలో ఉన్నానని, తెలుగుదేశం పార్టీలో కీలకబాధ్యతలు నిర్వహిస్తున్నామని, అహంకారం లేకుండా, వేద పండితుల సూచనల మేరకు, చవితి ఉత్సవాలు నిర్వహించారు.

ఇంతేకాకుండా, వారు నిర్వహిస్తున్న వివేకానంద ఛారిటబుల్స్ ట్రస్ట్ హాలులో భక్తి గీతాలాపన, వంటి పలు ఆధ్యాత్మిక బావాల నేపద్యం కలిగిన పోటీలను, విద్యార్థులకు నిర్వహించారు.

ఒకటని కాదు, ఏడాది పొడుగున, దసరా శరన్నావరాత్రి ఉత్సవాలు, సంక్రాంతి సంబరాలు, ఉగాది, సమ్మెళనాలు, దీపావళి ప్రత్యేకతలు, జ్ఞాపకం వచ్చేలాగా తన శైలిలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.


అన్నసమారాధన కార్యక్రమంలో డాక్టర్ సత్యవతి

## పేద వైశ్యులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

**సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణగుప్తా**



శామీర్‌పేట: అన్ని కువృత్తుల వారిలా.. పేద వైశ్యులు సైతం ప్రభుత్వం ఆర్థికంగా నిల దొక్కుకునేలా చేయూత అందించాల్సిన అవసరం ఉందని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణగుప్తా కోరారు. శామీర్‌పేట మండలం జగ్గంగూడ గ్రామంలో నిర్వహించిన ఆర్య వైశ్య సంఘం శామీర్‌పేట మండల నూతన పాలక వర్గం పదవీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. వైశ్యులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్క రించుకోవాలని పిలుపు నిచ్చారు. అతిథిగా పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పేద వైశ్యుల సంక్షేమానికి కృషిచేస్తామన్నారు. సంఘం మండల నూతన అధ్యక్షుడిగా గంగిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్య క్షులుగా గంగరవికుమార్, కోవూరి రమేశ్, ఆకుల వెంకటేశం, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పర మేశ్, కార్యనిర్వహక కార్యదర్శిగా గట్టు హరిశంకర్, సహాయ కార్యదర్శులుగా బి.శ్రీని వాస్, ప్రవీణ్‌కుమార్, సంతోష్‌కుమార్, వేణు గోపాల్, శ్రీనివాసులు, కోశాధికారిగా పాత నాగ రాజు, సభ్యులుగా నాగరాజు, గణేశ్, రవీందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, శంకర్, అశోక్, శ్రీకాంత్, వెంకటేశ్, సాయిబాబా, శ్రీధర్‌లతో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు తిరుపతయ్యగుప్తా ప్రమాణస్వీకారం చేయించారు. ఎంపీపీ బి.చంద్రశేఖర్‌యాదవ్, జడ్పీటీసీ పి.బాలేశ్, ఎంపీటీసీ ఇ.రవీందర్‌గుప్తా పాల్గొన్నారు.

## మళ్లీ గోపీ గూటికి సైనా!



హైదరాబాద్: షట్లర్ సైనా నెహ్వాల్ మళ్లీ తన సొంత గూటికి తిరిగొచ్చింది. సరిగ్గా మూడేళ్ల కిందట గోపీచంద్‌ను కాదని బెంగళూరు వెళ్లిన సైనా ఇప్పుడు మళ్లీ గోపీ అకాడమీలో ప్రాక్టీస్ మొదలుపెట్టింది. గత వారం వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో గోపీతో మాట్లాడుతూ కనిపించింది సైనా.

## శాసనమండలి ఛైర్మెన్‌గా ఫరూక్ నియామకం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మెన్‌గా ఎన్ఎండి ఫరూక్‌ను నియమిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఫరూక్‌కు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. అయితే ముస్లింలకే శాసనమండలి ఛైర్మెన్ పదవిని కూడ కట్టబెట్ట నున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ హామీ మేరకు శాసన మండలి ఛైర్మెన్ పదవి ఫరూక్‌కు దక్కింది. గతంలో శాసనమండలి ఛైర్మెన్ పదవిని శిల్పా చక్రపాణిరెడ్డికి ఇస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అయితే శిల్పా మోహన్‌రెడ్డి టిడిపిని వీడారు. దీంతో నంద్యాల ఉప ఎన్నిక ఫరూక్‌కు కలిసివచ్చింది. ఎన్నికల్లో ముస్లిం ఓట్లు గెలుపు ఓటములపై ప్రభావం చూపనున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఫరూక్‌కు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి ఛైర్మెన్ పదవిని కట్టబెట్టారు.

## ఉత్సాహంగా స్పిన్ పోండో ఛాలెంజ్

జూబ్లీహిల్స్: ఇండోర్ సైక్లింగ్ విభాగంలో ఏక కాలంలో నిర్వహించిన స్పిన్ పోండో ఛాలెంజ్ పోటీలు దేశవ్యాప్తంగా నాలుగు ప్రధాన నగరాల్లో ఉత్సాహంగా సాగాయి. నగరంలో జూబ్లీహిల్స్ రోడ్డు నం. 10లోని పెడల్ బీట్ సంస్థలో నిర్వహించారు. కొయంబత్తూరు, చెన్నై, బెంగళూరు నగరాల్లోనూ నిర్వహించారు. మొత్తం 55 మంది పోటీపడగా నగరం నుంచి 12 మంది పాల్గొన్నారు. పోటీల్లో భాగంగా 35 నిమిషాల్లో ఇండోర్ సైక్లింగ్ ఎన్ని కిలోమీటర్లు తొక్కుతారనే ప్రామాణికత ఆధారంగా విజేతను ప్రకటించారు. నాలుగు నగరాల నుంచి 15 మంది మహిళలు పాల్గొనగా అందులో హైదరాబాద్ నుంచి ఒకరు ఉన్నారు. నగరం నుంచి పోటీపడిన 12 మందికి ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఈ పోటీలు నిర్వహించారు.



## దృష్టి కోల్పోయిన వారికి న్యాయం చేయాలి

**సచివాలయం ఎదుట ఆప్ నిరాహార దీక్ష**



ఖైరతాబాద్: కంటి చికిత్స కోసం వస్తే వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి చూపునే దూరంచేశారని ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు పేర్కొన్నారు. 14 నెలల కిందట శస్త్రచికిత్స ద్వారా సరోజినీదేవి ఆస్పత్రిలో కంటి చూపు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని ఆప్‌ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ సచివాలయం ఎదుట నిరాహారదీక్ష చేపట్టింది. వైద్యారోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఇంటి ఎదుట దీక్షలు చేపట్టిన వారు రెండో రోజు తమ దీక్షను సచివాలయం వద్దకు చేపట్టారు. ఈ సందర్భంగా ఆప్ రాష్ట్ర కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ కళ్లు పోగొట్టుకున్న 13 మందిలో 26 ఏళ్ల నుంచి 70ఏళ్ల వయసుల వారు ఉన్నారని వివరించారు. న్యాయం చేస్తామన్న మంత్రి మంత్రి హామీ నెరవేరలేదని, దాంతో తాము దీక్షలకు దిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వం లిఖితపూర్వకంగా హామీ ఇస్తేనే తాము దీక్షలు విరమిస్తామని పేర్కొన్నారు. దీక్షలో పార్టీ నాయకులు మహ్మద్ హుస్సేన్, జలాలుద్దీన్, సంజయ్‌యాదవ్, శ్వేత ఉన్నారు.

## నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించండి

బండ్లగూడ: ఈ నెల 5వ తేది మంగళవారం జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసు అధికారులు శాంతి యుతంగా జరిగేలా చర్యలు తీసుకోవా లని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ సూచించారు. ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, యాదాద్రి జోన్ పరిధిలోని అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిమజ్జనం పెద్ద ఎత్తున జరిగే సరూర్‌నగర్ చెరువును ఆయన సందర్శించారు.

## బెంగళూరులో భారీ వర్షాలు

బెంగళూరు: బెంగళూరులో భారీ వర్షాలు పడ్డాయి. పలు ప్రాంతాల్లో వర్షం నీరు ఇళ్లలోకి వెళ్లడంతో ప్రజలు జాగారం చేశారు. ఎడతెరిపి లేకుండా గత మూడు రోజుల నుంచి రాత్రి పూట బెంగళూరు నగరంలో కుండపోత వర్షం కురు స్తోంది. బెంగళూరు భారీ వర్షాలు గ్యాలరీ బెంగళూరు లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సిల్క్ బోర్డు జంక్షలోని రోడ్లలో నాలుగు అడుగుల ఎత్తులో నీరు చేరుకోవడంతో వాహనచోదకులు, ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. గూరగుంటపాళ్య, కురబరహళ్ళి, బనశంకరి, కంగేరి, జయనగర, జేపీ నగర, టిన్ ఫ్యాక్టరీ, కేఆర్ పురం, హెబ్బాళ, యలహంక తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో వర్షం నీరు డ్రైనేజ్‌ల నుంచి రోడ్ల మీదకు రావడంతో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న బీబీఎంపీ అధికారుల మీద ప్రజలు మండిపడు తున్నారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజ్‌లు పూర్తిగా మూసివేయడంతో వర్షం నీరు రోడ్ల మీద నిలిచి పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.











Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com